

# ప్రజాజ్యోతి

## నల్లగొండ-సూర్యాపేట యాదాద్రి భువనగిరి

ఆదివారం | 2 | జూన్ | 2024 పేజీలు: 10

## హనుమాన్ జయంతి వేడుకల్లో మున్సిపల్ చైర్మన్



హాలియా,జూన్1(ప్రజా జ్యోతి) : హనుమాన్ జయంతి సందర్భంగా శనివారం హాలియా మున్సిపల్ చైర్మన్ యడవల్లి అనుపమ నరేందర్ రెడ్డి దంపతులు హాలియా పట్టణంలోని ఆంజనేయస్వామి ఆలయంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.వర్షాలు బాగా పంటలు సమృద్ధిగా పండాలని ప్రజలంతా ఆయురారోగ్యాలతో జీవించాలని వారు భగవంతున్ని ప్రార్థించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మేడేపల్లి మోహన్ రావు, రేపాల వెంకన్న,కాకునూరి నారాయణ గౌడ్,మండల పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి, నల్లగొండ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రాజా రమేష్ యాదవ్, చిట్టిప్రోలు యాదగిరి,శ్రీను,బచ్చు శ్రీనివాస్,మంచు కొండ శ్రీను, వర్కాల సుధాకర్ రెడ్డి,అర్చకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సంస్థల అక్రమాలు నిగ్గు తేల్చేందుకే..

# క్షేత్రస్థాయి పరిశీలన

### కమిషన్ ఆఫ్ ఎంక్వైరీ చైర్మన్ జస్టిస్ ఎల్ నరసింహారెడ్డి

### యాదాద్రి పవర్ ప్లాంట్ పరిశీలన... రికార్డులు స్వాధీనం

### జెన్కో,బిహెచ్ఈఎల్ అధికారులతో సమీక్ష



మిర్యాలగూడ, జూన్ 01,( ప్రజా జ్యోతి ): గత ప్రభుత్వ హయాంలో విద్యుత్ సంస్థల ఒప్పందాలు,నిర్మాణాలలో అక్రమాలను, అవకతవకలను నీకు తేల్చేందుకే క్షేత్రస్థాయి పర్యటన చేస్తున్నామని విచారణ కమిటీ చైర్మన్ జస్టిస్ ఎల్. నరసింహారెడ్డి అన్నారు. శనివారం మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలోని దామరచర్ల మండలం వీర్లపాలెం వద్ద నిర్మిస్తున్న ప్రతిష్టాత్మక ప్రాజెక్టు యాదాద్రి థర్మల్ విద్యుత్ ప్లాంటును విచారణ బృందం పరిశీలించింది. ప్లాంటు యొక్క నిర్మాణం పనితీరును క్షేత్రస్థాయిలో పరిశీలించారు.గత ప్రభుత్వం ఆధ్వర్యంలోవిద్యుత్ ప్లాంట్ల నిర్మాణం, విద్యుత్ కొనుగోలులలో జరిగిన అవకతవకలపై నిజా నిజాలను నిగ్గు తేల్చేందుకు జస్టిస్ ఎల్ నరసింహారావు చైర్మన్ గా విచారణ కమిటీని గత మార్చిలో ప్రభుత్వం ఏర్పాటు చేసింది.ఇప్పటికే చత్తీస్ గడ్ నుండి గత ప్రభుత్వం కొనుగోలు చేసినవిద్యుత్ కొనుగోలు ఒప్పందాలపై పరిశీలన జరిపామని, భద్రాద్రి పవర్ ప్లాంట్ నిర్మాణాన్ని పరిశీలించామని తెలిపారు. జీరో కాలుష్యం విడుదలయ్యే సూపర్ క్రిటికల్ టెక్నాలజీ తో నిర్మించాల్సిన పవర్ ప్లాంట్ ను సబ్ క్రిటికల్ పవర్ ప్లాంట్ గా ఎందుకు నిర్మించారనే దానిపై విచారణ జరిపామని తెలిపారు.

యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ ను పరిశీలించిన అనంతరం జెన్కో, నిర్మాణ సంస్థ బిహెచ్ఈఎల్, మరికొన్ని కాంట్రాక్ట్ సంస్థల ప్రతినిధులతోసమీక్షా సమావేశం నిర్వహించారు. నిర్మాణ వ్యయం, అంచనాల పెరుగుదల, ప్లాంట్ నిర్మాణంలో జాప్యం పై కూలంకశంగా చర్చించారు. రికార్డులను స్వాధీనం చేసుకున్నారు. యాదాద్రి ప్లాంట్ లో ఇప్పటివరకు పూర్తయిన మొదటి దశలోని 800 విద్యుత్ మొదటి ప్లాంటు లో ఆగస్టులో, రెండవ ప్లాంటు లో సెప్టెంబర్ చివరి నాటికి విద్యుత్ ఉత్పత్తి ప్రారంభించనున్నట్లు ..మిగతా 2లో



## ప్రభుత్వ కార్యాలయాల్లో ఆకస్మిక తనిఖీ

**ప్లాస్టిక్ రహిత సమాజమే మన ముందున్న లక్ష్యం.**

**కార్యాలయాల్లో ఎట్టి పరిస్థితుల్లో వాడొద్దు.**

**జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు.**

సూర్యాపేట కలెక్టరేట్,జూన్ 01(ప్రజాజ్యోతి):ప్లాస్టిక్ రహిత సమాజమే మన ముందున్న లక్ష్యమని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు అన్నారు.శనివారం కలెక్టరేట్‌లోని జిల్లా కోశాధికారి కార్యాలయం, డి.పి.ఆర్.ఓ కార్యాలయం,జిల్లా మహిళా,శిశు సంక్షేమ శాఖ కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణానికి హాని చేకూర్చే ప్లాస్టిక్ ని వాడొద్దని లేనియెడల జరిమానా విధించడం జరుగుతుందని సూచించారు. ప్రభుత్వ,ప్రవేట్ పాఠశాలలు,వసతి గృహాలు అలాగే అన్ని మున్సిపాలిటీలలో ప్లాస్టిక్ బాటిల్స్,సంచులు,అలాగే ప్లాస్టిక్ కవర్స్ ఎట్టి పరిస్థితుల్లో కూడా వినియోగంలో రాకూడదని సూచించారు. అదే విదంగా ప్లాస్టిక్ నివారణకు ఆయా శాఖల అధికారులు పటిష్ఠ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లాలోని ..మిగతా 2లో

## పశువుల దొంగతనానికి పాల్పడుతున్న నిందితుల అరెస్ట్




2

## పట్టభద్రుల ఉప ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ

# జాగ్రత్తగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి, వరంగల్ -ఖమ్మం-నల్గొండ శాసన మండలి పట్టభద్రుల ఉప ఎన్నికల రిటర్నింగ్ అధికారి దాసరి హరిచందన

2





విద్యుత్ సంస్థల అక్రమాలు నిగ్గు తేల్చేందుకే..

# క్షేత్రస్థాయి పరిశీలన

మొదటి పేజీ తరువాయి...

జెన్కో అధికారులు విచారణ బృందానికి తెలిపారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో జస్టిస్ ఎల్ నరసింహారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటుచేసిన కమిషన్ ఏర్పాటు యొక్క లక్ష్యాలను వివరించారు. చత్తీస్ గడ్ విద్యుత్ కొనుగోలు ఒప్పందాలు,భద్రాద్రి,యాదాద్రిపవర్ ప్రాజెక్టుల నిర్మాణంపై గత ప్రభుత్వాల నిర్ణయాల పై పూర్తిస్థాయి విచారణ ను కమిషన్ చేపడుతుందని తెలిపారు.విద్యుత్ ప్లాంట్ల నిర్మాణానికి కాంపిటేటివ్ బిడ్డింగ్, టెండర్లు లేకుండా నామినేషన్ ప్రాతిపదికన కాంట్రాక్టర్లకు పనులు అప్పగించడం పై ఏమి జరిగిందనే విషయాలను లోతుగా అధ్యయనం చేస్తామన్నారు.ఈ అంశాలకు సంబంధించిన సమాచారాన్ని,సాక్ష్యాలను, ఆధారాలను వ్యక్తులు గాని, తమ దృష్టికి తీసుకురావచ్చు అని అన్నారు. ఇప్పటివరకు తమ కమిటీ ఆధ్వర్యంలో తేలిన అంశాలపై నివేదికను రూపొందించి రాష్ట్ర ప్రభుత్వానికి అందజేయనున్నట్లు తెలిపారు.





# ప్రభుత్వ కార్యాలయాల్లో ఆకస్మిక తనిఖీ

మొదటి పేజీ తరువాయి...

అన్ని కార్యాలయాలు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఆయా శాఖల అధికారులు కార్యాలయాల్లో ప్లాస్టిక్ బాటిల్స్,ఇతర ప్లాస్టిక్ వస్తువులు వినియోగంలోకి రాకుండా పర్యవేక్షణ చేయాలని ప్రతి కార్యాలయంలో ఆచరిద్దాం.ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా మానేయడానికి ప్రయత్నించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డి.టి.ఓ శ్రీనివాస్ రావు,డి.పి.ఆర్.ఓ రమేష్ కుమార్,డి.డబ్ల్యు.ఓ వెంకటరమణ, ఏ.ఓ సుదర్శన్ రెడ్డి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పశువుల దొంగతనానికి పాల్పడుతున్న నిందితుల అరెస్ట్




మొదటి పేజీ తరువాయి...

పశువుల దొంగతనానికి పాల్పడుతున్న నిందితుల అరెస్ట్ నల్లగొండ, జున్ 1 , (ప్రజా జ్యోతి): వీరి వద్ద నుండి 2 లక్షల 85 వేల రూపాయలు, టాటా వి50 నెంబర్ టీఎస్-29- టిబి-3427 గల వాహనం స్వాదీనము. నిందితుల వివరాలు బానోతు మధు తండ్రి హరి, వయస్సు 24 సంవత్సరాలు, కులం లంబాడా, : డ్రైవర్, ఓసిసి సీతల్ తండా గ్రామం, చిలుకూరు మండలం, సూర్యాపేట జిల్లా. ఎల్లంల సీతా రామయ్య తండ్రి సాయన్న, వయస్సు 36 సంవత్సరాలు, కులం: యాదవ్ ఓసిసి: వ్యవసాయం, చింతలపాలెం గ్రామం తిరుమలగిరి ఎస్ మండలం, నల్లగొండ జిల్లా. అంతటి బాలయ్య తండ్రి సైదులు, వయస్సు 45 సంవత్సరాలు, కులం ముదిరాజ్, ఓ సి సి వ్యవసాయం, చింతలపాలెం గ్రామం, తిరుమలగిరి (%వా%) మండలం,నల్లగొండ జిల్లా . బానోతు దేవేందర్ తండ్రి హుస్సేన్, వయస్సు 28 సంవత్సరాలు, కులం లంబాడా, ఓ సి సి: వ్యవసాయం, జానకి నగర్ గ్రామం, చిలుకూరు మండలం,సూర్యాపేట జిల్లా,. గుగులోతు కృష్ణ ప్రసాద్ తండ్రి డానియా, వయస్సు 23 సంవత్సరాలు, కులం /లంబాడా, %శీషి%: డ్రైవర్, వీరి పైన నమోదైన కేసుల వివరాలు:

. సీతల్ తండా గ్రామం, చిలుకూరు మండలం సూర్యాపేట జిల్లా. యనమల్ల సిద్దు %ం/శీ% లింగయ్య, వయస్సు 21 సంవత్సరాలు, మాల కులం, ఓసిసి డ్రైవర్, విలేజ్ కొంపల్లి గ్రామం తిరుమలగిరి (%వా%) మండలం నల్లగొండ జిల్లా. ఇటీవల కాలంలో తిరుమలగిరి సాగర్ మండలంలో తరుచుగా పశువుల దొంగతనాలు జరుగుతున్నాయని కొన్ని గ్రామాల రైతుల నుంచి అందిన ఫిర్యాదు మేరకు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు నాగార్జునసాగర్ పోలీసులు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి దొంగతనాలకి పాల్పడుతున్న ముఠాను పట్టుకునుటలో బాగంగా తేదీ 01-06-2024 నాడు ఉదయం 10 గంటలకి తిరుమలగిరి సాగర్ యస్.ఐ నారాయణ రెడ్డి,మరియు సిబ్బంది శ్రీ రాంపల్లి మెయిన్ రోడ్ పై వాహన తనికిలు నిర్వహిస్తుండగా టాటా ఇంత్ర వి 50 నెంబర్ టీఎస్ 29- టీబి-3427 గల వాహనం హాలియా నుండి సాగర్ వెళ్ళే వాహనాన్ని ఆపగా అందులో వ్యక్తులు పోలీసులని చూసి వారి వాహనమును వెనకకు తిప్పుకొని పారిపోతుండగా పోలీసు వారు పట్టుబడి చేసి విచారించగా.. వీరు చెప్పిన వివరాల ప్రకారం ఎండాకాలంలో రైతులు మేత గురించి వదిలిన పశు వులను మరియు కాపలా లేని పశువుల కొట్టాలని మరియు ఊరిలో ఎవరు పట్టించుకొని పశువులను వీరు పథకం ప్రకారం సమాచారం సేకరించి రాత్రి సమయంలో టాటా ఏసీ వాహనం లో వచ్చి పశు వులని బలవంతంగా అందులో తీసుకెళ్లి కోదాడ, హైదరబాద్ సంతలకు వాటిని తరలించి అమ్ముతారు. వచ్చిన డబ్బును వాటాలు వేసుకొని పంచుకుంటారు.

తిరుమలగి సాగర్ ప్రాంతానికి చెందిన సీత రామయ్య మరియు బాలయ్య లకు చిలుకూరు మండలంకి చెందిన బానోతు మధు, గుగులోతు కృష్ణ ప్రసాద్, బానోతు దేవేందర్ లకి పశువుల వ్యాపారంలో పరిచయం ఏర్పడి వ్యసనలకు అలవాటు పడి సులువుగా డబ్బు సంపాదించాలని తిరుమలగి సాగర్ ప్రాంతానికి నాగార్జునపేటతండా, చింతలపాలెం, తెట్టకుంటా, కొంపల్లి మరియు సాపవత్ తండా గ్రామాలలో పలు దొంగతనాలకి పాల్పడినారు.

ఈ కేసును మిర్యాలగూడ డియస్పి రాజశేఖర్ రాజు,పర్యవేక్షణలో నాగార్జునసాగర్ సి.ఐ బీసాన్న,యస్.ఐ నారాయణ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ గురునాధం,కానిస్టేబుల్ లు నాగేశ్, నాగరాజు, హేమంత్,ప్రశాంత్ హెం గార్డ్ అంజీ,శ్రీను, నర్శి రెడ్డి,శ్రీకాంత్ ను జిల్లా ఎస్పీ అభినందిచినారు.

పట్టభద్రుల ఉప ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ

# జాగ్రత్తగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి, వరంగల్ - ఖమ్మం-నల్గొండ శాసన మండలి పట్టభద్రుల ఉప ఎన్నికల రిటర్నింగ్ అధికారి దాసరి హరిచందన**



నల్లగొండ జూన్ 01(ప్రజాజ్యోతి): వరంగల్- ఖమ్మం- నల్గొండ శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ జాగ్రత్తగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి, వరంగల్ -ఖమ్మం-నల్గొండ శాసన మండలి పట్టభద్రుల ఉప ఎన్నికల రిటర్నింగ్ అధికారి దాసరి హరిచందన అన్నారు. శనివారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ఉదయాదిత్య భవన్లో ఎమ్మెల్సీ ఎన్నికలు జరిగిన 12 జిల్లాల అదనపు కలెక్టర్లు, ఆర్డీవోలు, ఏఆర్ఓలకు ఓట్ల లెక్కింపు పై ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపు మొదటి రౌండు చాలా ముఖ్యమని, ఎన్నికలలో పోటీ చేసిన అభ్యర్థులు, ఏజెంట్ల ఎదురుగా బ్యాలెట్ బాక్స్ ల సీల్ తీయడం, అలాగే అవసరమైన మెటీరియల్ అన్నిటిని ఎన్నికల నిబంధనల ప్రకారం నిర్వహించాలని, ప్రక్రియను ఏజెంట్లకు, అభ్యర్థులకు చూపించి వారి ఎదురుగానే నిర్వహించాలని తెలిపారు. కౌంటింగ్ కేంద్రంలోకి అభ్యర్థులు, ఏజెంట్లు ఎలాంటి ఇంకు పెన్నులు, వాటర్ బాటిళ్లు, సెల్ ఫోన్ వంటివి తీసుకురావడానికి వీలులేదని అన్నారు. డేటా ఎంట్రీ పై సైతం అధికారులు దృష్టి సారించాలని, ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపులో భాగంగా దుప్పలపల్లి గోదాంలో 4 హాళ్లలో ఓట్ల లెక్కింపును చేపట్టడం జరుగుతున్నదని, ఇందుకుగాను 96 టేబుల్ లు ఏర్పాటు చేయడం జరిగిందని, ఒక్కోహాల్లో 24 టేబుల్ లు ఉంటాయని తెలిపారు. ఉదయం 6 గంటలకు ఓట్ల లెక్కింపు సిబ్బంది అందరూ లెక్కింపు కేంద్రం వద్ద హాజరు కావాలని ఉదయం 8 గంటలకు కచ్చితంగా ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుందని తెలిపారు. ప్రతి హాల్ కు అదనపు కలెక్టర్ ఒక ఏఆర్ఓ ఇన్చార్జిగా ఉంటారని అంతేకాక ఆర్టీవో స్థాయి అధికారులు ఇద్దరు ఉంటారని ,,12 టేబుల్ లకు ఒక ఆర్డిఓ చొప్పున ఇన్చార్జిగా వ్యవహరిస్తారని



తెలిపారు. కౌంటింగ్ సూపర్వైజర్లకు ఇదివరకే శిక్షణ ఇవ్వడం జరిగిందని, మరోసారి 3 వ తేదీ శిక్షణ ఇవ్వనున్నట్లు వెల్లడించారు. మొదటి రౌండు షిఫ్ట్ డ్యూటీలో ఉన్నవారు రెండవ స్విఫ్ట్ ఉద్యోగులు వచ్చిన తర్వాతే బయటకు వెళ్ళవలసి ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా టాబులేషన్, ఓట్ల లెక్కింపు, రిపోర్టులు, మొదటి రౌండు కౌంటింగ్ అంశాలపై మాట్లాడారు. ఓట్ల లెక్కింపులో ఎలాంటి తేడా రాకుండా చూసుకోవాలని అన్నారు. మూడు రౌండ్ల వరకు పూర్తిస్థాయిలో బండిల్స్ లెక్కించడం జరుగుతుందని, నాలుగవ రౌండ్ సైతం ఉంటుందని అంచనా వేస్తున్నామని, పోస్టల్ బ్యాలెట్ అన్నింటిని కలుపుకొని బ్యాలెట్ పేపర్ లెక్కించవలసి ఉంటుందని, చెల్లుబాటు ఓట్లు, చెల్లుబాటు కానీ ఓట్లను జాగ్రత్తగా పరిశీలించి లెక్కించాలని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపును సులభంగా తీసుకోవద్దని , ఉద్యోగులకు వారికి కేటాయించిన విధులను నూటికి నూరు శాతం ఎలాంటి పొరపాట్లు జరగకుండా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ కలెక్టర్ జె. శ్రీనివాస్ తో పాటు, అన్ని 12 జిల్లాల అదనపు కలెక్టర్లు, ఆర్డీవోలు, జిల్లా అధికారులు, ఏఆర్వోలు ఈ శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు.

# పార్లమెంట్ ఎన్నికల్లో గెలిచేది ఇండియా కూటమే..

## రాహుల్ గాంధీనే భారత ప్రధాని
## యేకుల సురేష్





కొండ మల్లేపల్లి జూన్ 01 ప్రజా జ్యోతి: 2024 పార్లమెంట్ ఎన్నికల్లో గెలిచేది మహా కూటమేనని రాహుల్ గాంధీయే భారత ప్రధాని అవుతారని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నల్గొండ జిల్లా ఉపాధ్యక్షులు యేకుల సురేష్ అన్నారు. శనివారం రోజు వారు మాట్లాడుతూ దేశంలో ఏడో విడత పార్లమెంట్ ఎన్నికల ద్వారా పార్లమెంట్ 543 స్థానాలకు సార్వత్రిక ఎన్నికలు నేటితో ముగిశాయని ఏప్రిల్, మే నెల నుండి జరుగుతున్నటువంటి పార్లమెంట్ ఎన్నికల్లో మాహ కూటమి అభ్యర్థులే గెలుస్తున్నారని అన్నారు. అదేవిధంగా గత పది సంవత్సరాలుగా బిజెపి ప్రభుత్వంతో ప్రజలు అన్ని రకాలుగా విసిగిపోయారని ఎవరికీ ఏ విధమైనటువంటి ప్రయోజనాలు చేకూరలేదు అన్నారు, యువతకు, రైతులకు, ఉద్యోగులకు, దేశ ప్రజలకు గత పది సంవత్సరాలుగా బిజెపి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలతో చాలా నష్టం జరిగిందని, దేశాభివృద్ధి కుంటుపడిందని ప్రజలకు అన్ని రకాలుగా తీవ్ర నష్టం జరిగిందని ప్రజలందరూ గ్రహించి బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించే అందుకు కాంగ్రెస్ పార్టీ, మహాకూటమి అభ్యర్థులను గెలిపించేందుకు కంకణం కట్టుకొని వారి వారి పార్లమెంట్ స్థానాల్లో మహాకూటమి అభ్యర్థులను గెలిపించి ప్రజాస్వామాన్ని కాపాడేందుకు కదం తొక్కారన్నారు. కావున దేశంలో మహా కూటమి 300 కంటే ఎక్కువ సీట్లు సాధించి అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. అదేవిధంగా రాహుల్ గాంధీ జోడో యాత్ర, న్యాయ యాత్ర ద్వారా ప్రజల యొక్క సమస్యలు దగ్గర నుండి తెలుసుకొని డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ అందించిన భారత రాజ్యాంగ ప్రకారం దేశంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు అన్ని వర్గాల ప్రజలకు అన్ని విధాలుగా న్యాయం చేసేందుకు మరియు మునుపెన్నడూ లేనివిధంగా దేశాన్ని అభివృద్ధి పథంలోకి నడిపేందుకు కంకణం కట్టుకున్నటువంటి వ్యక్తి రాహుల్ గాంధీ అని, ప్రధానికి అన్ని అర్హతలు పుష్కలంగా ఉన్న వ్యక్తి ఆయనే కావునా రాహుల్ గాంధీ భారత ప్రధాని అవుతారని తెలిపారు.



# బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి


## చేరుపల్లి శ్రీనివాస్ ప్రధానోపాధ్యాయులు
## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొండ మల్లేపల్లి

కొండ మల్లేపల్లి జూన్ 01 ప్రజా జ్యోతి: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొండమల్లేపల్లి యందు శనివారం రోజున సన్నాహక సమావేశం ప్రధానోపాధ్యాయులు చేరుపల్లి శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఇట్టి సమావేశానికి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ వస్కుల సుమలత,విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ప్రధానోపాధ్యాయులు చేరుపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ పాఠశాల అకాడమిక్ విద్యా సంవత్సరానికి బడిబాట కార్యక్రమానికి అందరు బాధ్యతగా తీసుకొని మంచి ప్రణాళికతో నడవాలని అధిక మొత్తంలో అడ్మిషన్ జరగాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కొర్ర లోక్యానాయక్, గిరి ,లక్ష్మయ్య నల్ల నరసింహ ,సైదా నాయక్ సీతారాం ,తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి జయంతి వేడుకలు

రామన్నపేట జూన్ 01(ప్రజాజ్యోతి): రామన్నపేట పట్టణ కేంద్రంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ ప్రసన్న ఆంజనేయస్వామిహజయంతి కార్యక్రమాన్ని ఆలయ పూజారి నాగసీత రామ శాస్త్రి శ్రీకాంత్ శర్మ ఆధ్వర్యంలో ఉదయం సుప్రభాత సేవలుహనుమాన్ మూలవిరాట ఉత్సవమూర్తు కి పంచామృత అభిషేకాలు ఆకు పూజ , హెూమం కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది తదానంతరం అన్న ప్రసన్న వితరణ కార్యక్రమం(అన్నదాన) కార్యక్రమం నిర్వహించడం జరిగింది భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని హనుమాన్ జయంతి వేడుకలను విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కొంపెల్లి విజయ నందన్, చెన్నకేశవ స్వామి ఆలయ కమిటీ చైర్మన్ లవణం ఉపేందర్ జానకి, దూసర్ల నరేందర్ పారిజాత, తమ్మిశెట్టి సతీష్ జ్యోతి, కొత్త మాసు మధు శోభారాణి, లవణం నరేందర్ పావని,హెూకాచం రమేష్ మిరియాల రమేష్ జినుకల నరసింహహెూపెద్ద బోయిన మనీ, ఆముద సాయి ,సింద్దం లింగయ్య ,కామిశెట్టి రాంబాబు ,మామిళ్ళ రవి గౌడ్,బట్టే ఇందుమతి, బడుగు నీరజ, గొలుసుల భారతి, జూలకంటి ఇంద్ర, రాధిక ,సులోచన, కిరణ్ ప్రియాంక, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# ప్రజల కోసం నిరంతరం శ్రమించే ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు

నాంపల్లి, జూన్,01(ప్రజా జ్యోతి):మట్టి మనుషులకు దగ్గర చుట్టం,వేట్టి కార్మికులకు సమీప బంధువు, పేద ప్రజలకు కుటుంబ సభ్యుడు,కూలీ రైతులకు తోబుట్టువు. నిరంతరం ప్రజల కోసం తప్పించే యోధుడు, అన్నా అనగానే నేనున్నానని ముందుకు వచ్చి ప్రజా శ్రేయస్సు కోసం నిరంతరం పోరాడే నాయకుడు మన మునుగోడు తెలంగాణ అసెంబ్లీ టైగర్,మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు నాంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కత్తి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం మహిళలకు చీరల పంపిణీ, ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ, బ్రెడ్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. అలాగే అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు , జిల్లా, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# సామాజిక తనిఖీకి సహకరించాలని వినతి

మిర్యాలగూడ, జూన్ 01, (ప్రజాజ్యోతి): మిర్యాలగూడ మున్సిపాలిటీకి వచ్చే ఆదాయం,వ్యాయాలను పరిశీలించే సామాజిక తనిఖీలకు మున్సిపల్ చైర్మన్ భార్గవ్, కమిషనర్ ఎండి యూసుఫ్ లు సహకరించాలని సమాచార హక్కు చట్టం కార్యకర్తలు సరికొండ రుషికేశ్వర్ రాజు, చిలుముల కొండలు, దేవులపల్లి కార్తీక్ రాజు, ఉప తెల్ల మహేష్ లు శనివారం వారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా మున్సిపాలిటీ చేపట్టిన పనుల ఎంబి రికార్డులు, గ్రీన్ బడ్జెట్ వివరాలు,కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నుండి వచ్చే నిధులు,గ్రాంట్ల వివరాలు, మున్సిపాలిటీ వారు నిర్వహించే రికార్డులు, మిర్యాలగూడమాస్టర్ ప్లాన్ వివరాలు,మున్సిపల్ కౌన్సిల్ తీర్మానాలు , అమలయ్యే సంక్షేమ పథకాలు మొదలగు అంశాలపై మరియు పట్టణ పేదరిక నిర్మూలన విభాగం ,ప్రజా ఆరోగ్య విభాగం ,పరిపాలన విభాగం ,ఇంజనీరింగ్ విభాగం ,పట్టణ



ప్రణాళిక విభాగం,రెవెన్యూ విభాగం,గణాంకాల విభాగాలలో ప్రజలకు సామాజిక తనిఖీ అవకాశం కల్పించాలని కోరారు. మంచి ఉద్దేశంతో తాము చేస్తున్న కార్యక్రమాలకు మిర్యాలగూడ ప్రజాప్రతినిధులు,అన్ని వర్గాల ప్రజల సంపూర్ణ మద్దతు కోరుతూ పట్టణ ప్రముఖులకు వినతి పత్రాలు ఇచ్చే కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలియజేశారు. ఈకార్యక్రమంలో భాగంగా మిర్యాలగూడ శాసనసభ్యులు ,మాజీ శాసనసభ్యులు,అన్ని పార్టీల అధ్యక్ష కార్యదర్శుల వారికి , ఐఎంఏ,బార్ అసోసియేషన్ అధ్యక్షుల వారికి, ఇతర అన్ని వర్గాల వారికి వినతి పత్రాలు అందజేసి ఈ కార్యక్రమంలో అందరినీ భాగస్వాములను చేస్తామని తెలియజేశారు.

# ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోండి

## డాక్టర్ మునీర్ అహ్మద్ షరీఫ్



మిర్యాలగూడ, జూన్ 01,( ప్రజా జ్యోతి ): సేవా దృక్పథంతో ఏర్పాటు చేసే ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జనయేత్రి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ మునీర్ అహ్మద్ షరీఫ్ అన్నారు. ప్రతి నెల మొదటి తారీకు మిర్యాలగూడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వాకర్స్ అసోసియేషన్, జనయేత్రి ఫౌండేషన్ సంయుక్తంగా నిర్వహించే ఉచిత వైద్య శిబిరంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. తమ ఫౌండేషన్ ద్వారా వైద్య శిబిరాలు నిర్వహించడమే కాకుండా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్ష్మణ్,ఉపాధ్యక్షులు మట్టారెడ్డి ,కార్యదర్శి సుధాకర్, కోశాధికారి నాగేశ్వరరావు మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరాలను వినియోగించుకొని వైద్యుల సలహాలతో మంచి మందులు వాడుతూ జీవన ప్రమాణాన్ని పెంచుకోవాలని కోరారు. క్షణయత్రి ఫౌండేషన్ చేస్తున్న సేవలను గుర్తించి సభ్యులుగా చేరి తమ సంస్థకు చేయూతనందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు బాలాజీ ఎండి,డాక్టర్ జాడి రాజు, జనరల్ సర్జన్ డాక్టర్ తులసీరామ్, డాక్టర్ మీసా రోహిత్, దంత వైద్యులు నాగు నాయక్, కంటి వైద్యులు వికాస్ కుమార్ రోగులను పరిశీలించి తగిన సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగింది. ల్యాబ్ టెక్నీషియన్లు రమణారెడ్డి,యాదగిరి, అంజుమ్, కృష్ణ ఉచితంగా బీపీ, షుగర్ మరియు థైరాయిడ్ పరీక్షలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోషియేషన్ ప్రతినిధులు నరేందర్, కృష్ణారెడ్డి, కోడి రెక్క మల్లయ్య, ఇద్దయ్య, పరంగి సైదులు,పొదిలి శ్రీనివాస్, నరేంద్రబాబు,చీమట నాగయ్య,సత్యనారాయణ, జనయేత్రి ఫౌండేషన్ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి,సాయి, సతీష్ రెడ్డి ఉష, షాహిర్, చరణ్, అఖిల్ , నందిని, శ్రీను, నాగయ్య, సంతోష్,రవి, శ్రవణ్, పాండు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## వికలాంగుడికి త్రీ వీలర్ బహుకరణ

నిడమనూరు,జూన్ 01(ప్రజాజ్యోతి): వికలాంగుడైన సపావత్ దీప్లా నాయక్ కు చూసి చలించిన యడవల్లి లహారీ రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో త్రీవీల్ బ్యాటరీ వెహికల్ ను యడవల్లి వల్లభ్ రెడ్డి తన సొంత ఖర్చులతో కొనుగోలు చేసి శనివారం తుమ్మడం గ్రామంలోని వారి నివాసంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు యడవెల్లి రంగశాయిరెడ్డి, వల్లభ్ రెడ్డి లు వికలాంగుడికి అందించారు. ఈ సందర్భంగా దీప్లా నాయక్ మాట్లాడుతూ సొంత ఖర్చులతో యడవల్లి లహరి రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో యడవెల్లి రంగశాయి రెడ్డి,వల్లభ్ రెడ్డి త్రీ వీలర్ బ్యాటరీ వాహనాన్ని అందించడం హర్షణీయం. మర్లగడ్డ తండ కు చెందిన గ్రామస్థులు పలువురు మాట్లాడుతూ దీప్లా నాయక్ త్రీ వీలర్ బండిని అందించి మానవత్వం చాటుకున్నారని ఈ సందర్భంగా అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అంకతి సత్యం ,నాయకులు నందికొండ మట్టారెడ్డి ,ముంగి శివమారయ్య, కూకుట్ల యాదగిరి, సిద్ధపంగు సైదులు,బుట్టి వెంకన్న, మంగు నాయక్ ,మార్లగడ్డ తండకు చెందిన కాంగ్రెస్ నాయకులు ,పలువురు , తదితరులు,పాల్గొన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్



చింతపల్లి జూన్ 01 (ప్రజాజ్యోతి) చింతపల్లి మండల కేంద్రంలో శనివారం గడియగౌరారం మాజీ వార్డు సభ్యులు రమ ప్రశాంత్ తన కుమారుని శుభకార్యం నిర్వహించాడు. ఈ కార్యమనికి దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ నాయక్ పాల్గొని చిన్నారున్నీ ఆశీర్వదించాడు.ఈ కార్యక్రమంలో బీ.ఆర్.ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు దొంతం చంద్రశేఖర్ రెడ్డి,విద్యాసాగర్ రావు,వరికుప్పల వెంకటరమణ,ఎదుళ్ళ గిరి,జక్కుల వెంకటయ్య, ఉజ్జిని అనిల్ రావు తదితరులు పాల్గొన్నారు

## అ'పూర్వ' సమ్మేళనం

భూదాన్ పోచంపల్లి, జూన్ 01 (ప్రజాజ్యోతి): పట్టణ కేంద్రంలోని శ్రీ సరస్వతి విద్యా మందిర్ ఉన్నత పాఠశాలలోని 2003-04 బ్యాచ్ చెందిన 10వ తరగతి విద్యార్థుల అపూర్వ ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. అనంతరం విద్యార్థులు తాము చదువుకున్న పాఠశాలకు సీసీ కెమెరాలు అందజేస్తామని అన్నారు. అలాగే పాఠశాలలో పనిచేసే ఆయమ్మ శా%శీ%తమ్మకు 5000 రూపాయలు నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ సింగనబోయిన సత్యనారాయణ, ఉపాధ్యాయులు పట్నం కృష్ణకుమార్, కే.మహేష్, విష్ణు, సోమవారపు లక్ష్మీనారాయణ, దోర్నాల శ్రీనివాస్, ఏలే ఉమా శంకర్, దేవరకొండ అశోక్, దామోదర్, నోముల బస్వారెడ్డి, నామిని భాస్కర్ విద్యార్థులు పాల్గొన్నారు.



# ఉత్తం పద్మావతి నగర్ లో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



కోదాడ టౌన్ జూన్ 1 ( ప్రజా జ్యోతి) సూర్యాపేట జిల్లా, జూన్ 1:కోదాడ పట్టణంలోని ఉత్తం పద్మావతి నగర్ పార్కులో కొలువై ఉన్న అభయాంజనేయ స్వామి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజామున ఐదు గంటలకు స్వామివారికి పంచామృతాలతో అభిషేకాలు, ఆకు పూజ, సింధూరం పూజ, ఆంజనేయ స్వామి అష్టోత్తరాలు వేద పండితులచే కమిటీ వారు ఘనంగా నిర్వహించారు . హనుమాన్ చాలీసా పారాయణం లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి జయంతి వేడుకలను తిలకించారు. అనంతరం కమిటీ వారు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని మాజీ సర్పంచ్ పార సీతయ్య పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గౌరవ సలహాదారులు బావ సింగ్, విలాస కవి నరసరాజు, కన్వీనర్ ఎడవెల్లి బాల్ రెడ్డి, కమిటీ అధ్యక్షులు కొంపెల్లి మంగయ్య, ప్రధాన కార్యదర్శి దున్న వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు పాపారావు, కోశాధికారి భానోత్ జీవన్ నాయక్ , సహాయ కార్యదర్శి కొంపల్లి శ్రీనివాస్, కొంపల్లి నాగేశ్వరరావు, కొంపల్లి శ్రీనివాస్ గౌడ్ రియల్ఎస్టేట్, కుక్కడపు నాగయ్య, కొడాలి రమేష్ , బాల బోయిన సిద్దయ్య గౌడ్, గుల్లపల్లి శ్రీహరి, చెరుకు ఉపేందర్, గోపి, అంజి తదితరులు పాల్గొన్నారు.



## కౌంటింగ్ పనులను పూర్తి ఏకాగ్రత్తతో నిర్వర్తించాలి

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టరు హనుమంత్ కే.జెండగే**

భువనగిరి,మే 1(ప్రజాజ్యోతి): ఈనెల 4 న స్థానిక అరోరా ఇంజనీరింగ్ కాలేజీలో 14- భువనగిరి పార్లమెంట్ నియోజక వర్గం సంబంధించి 7 అసెంబ్లీ సెగ్మెంట్లకు చెందిన కౌంటింగ్ పనుల దృష్ట్యా శనివారం నాడు కలెక్టరేటు సమావేశ మందిరంలో కౌంటింగ్ సూపర్వైజర్లు,అసిస్టెంట్ కౌంటింగ్ సూపర్వైజర్లు, మైక్రో అబ్జర్వర్లకు పోస్టల్ బ్యాలెట్, ఇవిఎం కౌంటింగ్, ఇటిపిబిఎస్ కౌంటింగ్ విధులపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా రెండవ విడుత శిక్షణా కార్యక్రమం నిర్వహించబడింది. కౌంటింగ్ నిర్వహణ పూర్తి ఏకాగ్రతతో నిర్వర్తించాలని, ఏజెంట్ల సమక్షంలో కౌంటింగ్ వివరాలను పకడ్బందీగా నమోదు చేయాలని జిల్లా కలెక్టరు వారికి సూచించారు. శిక్షణా కార్య క్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరుకె,గంగాధర్ జనగాం జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు పింకేశ్ కుమార్, ఇబ్రహింపట్నం అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి అనంతరెడ్డి, జిల్లా పరిషత్ సిఇఓ, శోభారాణి,జిల్లా విద్యాశాఖ అధికారి నారాయణరెడ్డి,కలెక్టరేటు పరిపాలన అధికారి జగన్మోహన ప్రసాద్,జిల్లా లీడ్ మేనేజరు రామకృష్ణ,జిల్లా స్థాయి మాస్టం ట్రైనర్స్ నర్సిరెడ్డి,హరినాధరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## జూన్ 5 లోపు పాఠశాల మరమ్మత్తు పనులు పూర్తి చేయాలి

**ఎంపిడిఓ శేషగిరి శర్మ**



మిర్యాలగూడ, జూన్ 01,( ప్రజా జ్యోతి ): పాఠశాల మరమ్మత్తుల పనులు జూన్ 5లోపు పూర్తి చేయాలని మిర్యాలగూడ ఎంపీడీవో శేషగిరి శర్మ ఆదేశించారు. శనివారం మండలంలోని కురియా తండా, ఐలాపురం పాఠశాలల్లో జరుగుతున్న మర మ్మత్తు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ 5వ తారీఖు నాటికి పాఠశాలలు పునః ప్రారంభం అవుతున్నాయని ఆలోపు అమ్మ ఆదర్శ పాఠశాలల పథకంలో భాగం గా మంజూరు చేయబడిన పనులను వేగవంతంగా పూర్తి చేయాలని కోరారు. తరగతి గదులలో ఫ్యాన్లు,ట్యూబ్ లైట్లు ఏర్పాటు, త్రాగునీటి వసతి, టాయిలెట్స్ నిర్మాణం, మైనర్ రిపేర్లు తదితర పనులన్నీ పూర్తి చేయాలని కోరారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ, ప్రధానోపాధ్యా యులు త్వరితగతిన నిర్ణయాలు తీసుకొని పనులు పూర్తి చేయాలని, అగ్గి పనులను గ్రామ పంచాయితీ కార్యదర్శులు నిరంతరం పర్యవేక్షించాలని కోరారు. ఆయన వెంట పంచాయతీరాజ్ ఏఈ చిల్లంచర్ల ఆదినారాయణ,పంచాయతీ కార్యదర్శులు,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ లు ఉన్నారు.

## కార్పెంటర్స్ అధ్యక్షునిగా రేవూరి సత్యనారాయణ చారి



కోదాడ టౌన్ జూన్ 1 ( ప్రజా జ్యోతి): కోదాడ కార్పెంటర్స్ యూనియన్ నూతన అధ్యక్షునిగా రేవూరి సత్యనారాయణ చారిని ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు సత్యనారాయణ చారి మాట్లాడుతూ ప్రభుత్వం కార్పెంటర్ల సమస్యలు పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మోతుకూరి వీరభద్రాచారి,ప్రచార కమిటీ సభ్యుల ఆసోజు విద్యాచారి, తల్లోజు నరసింహ చారి,మాజీ ఉపాధ్యక్షులు శ్రీకాకుళం పూర్ణ చారి,రాష్ట్ర అధ్యక్షుడు మల్లెల అనంత చారి ఉన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు

**దేవాలయంలో పూజలు చేసిన కాంగ్రెస్ శ్రేణులు**
**స్థానిక చౌరస్తాలో కేకులు కట్ చేసిన కాంగ్రెస్ నేతలు**



సంస్థాన్ నారాయణపురం, జూన్ 01, (ప్రజాజ్యోతి) : మునుగోడు ఎమ్మెల్యే రాష్ట్ర కాంగ్రెస్ నేత కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో శనివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్థానిక చౌరస్తాలో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పుట్టినరోజు కేకులను కట్ చేశారు. పటాకులు కాల్చారు. కేకులు, పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని కోరారు. రాజగోపాల్ రెడ్డికి రాష్ట్ర మంత్రివర్గంలో చోటు కల్పించి ప్రజలకు సేవ చేసే అవకాశాలు కల్పించాలని కోరారు. మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ఏపూరి సతీష్ అధ్యక్షతన జరిగిన ఈ పుట్టినరోజు వేడుకలలో ఎంపీపీ గుత్తా ఉమా ప్రేమ్చందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ వాంకుడోత్ బుజ్జి నాయక్, రాష్ట్ర నాయకులు జక్కలి ఐలయ్య యాదవ్, మన్నే నరసింహారెడ్డి, జిల్లా నాయకులు గుత్త ప్రేమ్చందర్ రెడ్డి, వీరమల్ల వెంకటేశం, వంగూరి సత్తయ్య యాదవ్, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు మందుగుల బాలకృష్ణ, కుక్కల నరసింహ, కరెంటు బిక్షపతి నాయక్, ఏర్పుల సుదర్శన్, ముద్దంగుల నరసింహ, కొండ్రెడ్డి నరసింహ, గుత్తా శేఖర్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, ఎర్ర వెంకటేశం, బాలు నాయక్, ముత్యాల విజయ్ కుమార్, జక్కిడి చంద్రారెడ్డి, కరెంటు శ్రీను నాయక్, కాట్రోత్ రవీందర్ నాయక్, బన్సీలాల్, రమేష్ నాయక్, సాగర్ నాయక్, జనగామ రఘు, రాసమల్ల యాదయ్య, సర్ పల్లి సత్యనారాయణ, జనగాం శంకరయ్య, ఉప్పల నాగరాజు, అంతటి ధనంజయ గౌడ్, చిలుకూరి శ్రీనివాస్, గుత్తా రవీందర్ రెడ్డి, రాచకొండ రమేష్ బాబు, ఉప్పల వెంకటేష్, విడం సాయి కిషోర్, దూసరి వెంకటేష్, కొండ నవీన్, జక్కలి విక్రం, గునుగంటి రాజు, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు

## రక్త దానం చేసి అభిమానాన్ని చాటుకున్న నాయకులు, కార్యకర్తలు. కండర క్షినిత వ్యాధిగ్రస్తులకు నిత్యవసరకుల పంపిణి.



చౌటుప్పల్ జూన్ 1( ప్రజా జ్యోతి ) మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు చౌటుప్పల్ కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయం లో శనివారం ఘనంగా నిర్వహించారు.కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు కేక్ కటింగ్ చేసి ఒకరికొకరు తినిపించుకున్నారు.భారీ సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొని రక్త దానం చేసి అభిమానాన్ని చాటుకున్నారు. అనంతరం కండర క్షినిత వ్యాధిగ్రస్తులకు నిత్యవసరకులను అందజేశారు.



చౌటుప్పల్ ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి చిలుకూరు ప్రభాకర్ రెడ్డి,ఎంపీపీ తాడూరు వెంకటరెడ్డి, మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, మునుగోడు నియోజకవర్గ ఎన్నికల ఇంచార్జ్ పబ్బు రాజు గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల ఇంద్రసేనారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు బోయ దేవేందర్, పట్టణ శాఖ అధ్యక్షుడు సుర్వి నరసింహ గౌడ్,ఉబ్బు వెంకటయ్య, నారాయణపురం ఎంపీపీ గుత్తా ఉమాదేవి, వైస్ ఎంపీపీ ఉప్పు భద్రయ్య, మాజీ ఎంపీపీ వాంకోడోతూ బుజ్జి, నారాయణపురం మండల అధ్యక్షుడు ఏపూరి సతీష్, కౌన్సిలర్లు, ఉబ్బు వరమ్మ వెంకటయ్య,కొయ్యడ సైదులు,కాసర్ల మంజుల శ్రీనివాస్ రెడ్డి, బుడిగే అరుణ బాలకృష్ణ, అంతటి విజయ బాలరాజ్,సందగళ్ళ విజయ సతీష్, ఎండి బాబా షరీఫ్, బండమీద మల్లేశం, కోర్రగోని లింగస్వామి, బక్క శ్రీనాథ్,కసర్ల శ్రీనివాస్ రెడ్డి, వరకాంతం జంగారెడ్డి, కొలను శ్రీనివాస్ రెడ్డి,మొదల రమేష్ గౌడ్,పెద్ద గోని రమేష్ గౌడ్, సురుగు శ్రీనివాస్ గౌడ్, పాశం సంజయ్ బాబు, ఎండి అన్ను బాయ్, గుర్రం కొండల్,నల్ల నరసింహ, పందుల రాజేష్, ఊదరి నరసింహ, మాధగొని శేఖర్ గౌడ్, రాచకొండ భార్గవ్, రావుల స్వామి,యాస నర్సింహారెడ్డి, చింతల రవీందర్ రెడ్డి, మలిగే మల్లేష్, కరెంటోతూ శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.


## చికిత్స పొందుతూ గుర్తుతెలియని వ్యక్తి మృతి



మిర్యాలగూడ, జూన్ 01,( ప్రజా జ్యోతి ): మిర్యాలగూడ పట్టణంలోని ఏరియా ఆసుపత్రిలో శుక్రవారం రాత్రి చికిత్స పొందుతూ పేరు మాత్రమే తెలిసిన వ్యక్తి రమేష్ (45)మృతి చెందాడని టూ టౌన్ సిఐ పి నాగార్జున శనివారం తెలిపారు.మృతుడు గత రెండు సంవత్సరాలుగా మిర్యాలగూడ పట్టణంలోని సంతోష్ నగర్ లో ఒంటరిగా అద్దె ఇంట్లో ఉంటూ చుట్టుపక్కల సెంట్రింగ్ పని చేస్తూ ఉండేవాడని అన్నారు. శుక్రవారం రాత్రి 10 గంటల సమయంలో అనారోగ్యంతో తీవ్ర కడుపు నొప్పితో బాధపడుతుండగా గమనించిన చుట్టుపక్కల స్థానికులు అతని మిర్యాలగూడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారని తెలిపారు.చికిత్స పొందుతూ సదరు వ్యక్తి మరణించాడని అతని పూర్తి చిరునామా తెలియక పోవడంతో ఆస్పత్రి మార్చరీలో భద్రపరిచినట్లు తెలిపారు.అతని ఫోటో చూసి ఆచూకీ గుర్తించిన వారు టూ టౌన్ పోలీసులకు సమాచారం ఇవ్వవలసిందిగా కోరారు.

## రక్తంతో ఎమ్మెల్యే చిత్రపటానికి గీసిన వీరాభిమాని

నార్కట్ పల్లి జూన్ 1( ప్రజా జ్యోతి) అభిమానం నాయకుల గుండెల్లోనే కాదు, తనలో కూడా ఉన్నదని నిరూపించుకున్నాడు ఓ యువకుడు. నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం జన్మదిన సందర్భంగా ఆయనపై అభిమానాన్ని తన రక్తం చుక్కలతో వేముల వీరేశంచిత్ర పటాన్ని వేయించి అభిమాన తెలియజేశారు. వివరాల్లోకి వెళ్ళినట్లయితే నల్గొండ జిల్లా నార్కట్పల్లి మండలం ఏపీ. లింగోటం గ్రామానికి చెందిన కొరివి శివరాం ప్రాణం ఉన్నంతవరకు ఆయన అడుగుజాడల్లో నడుస్తానని తెలిపారు.



## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



కొండ మల్లేపల్లి జూన్ 01 ప్రజా జ్యోతి: కొండమల్లేపల్లి పట్టణంలోని సాయికృప ఫంక్షన్ హాల్ లో ఆదర్శ విద్యా నిలయం 2003-2004 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరిగింది..20 సంవత్సరాల తరువాత అందరు విద్యార్థులు కలిసి మెలిసి కార్యక్రమాన్ని ముందుకు తీసుకుపోవడం జరిగింది. విద్య ద్వారా జీవితం లో ఎదిగిన ప్రతీ ఒక్కరికి పాఠశాల విద్యయే పునాది. అలాంటి పాఠశాల నుండి వారు వారు నేర్చుకున్న విద్యా బుద్దులు, పాఠశాల లోని వారి వారి జ్ఞాపకాలను నెమరువేసుకోవడం జరిగింది.20 సంవత్సరాల తరువాత తమను గుర్తుపెట్టుకుని పిలవడం చాలా గొప్ప విషయం అని ఉపాధ్యాయులు పేర్కొనడం జరిగింది.ఈ కార్యక్రమం లో ఆదర్శ విద్యా నిలయం ప్రధానోపాధ్యాయులు వనం బిక్షపతి, కరెస్పాండంట్ వినోద, ఉపాధ్యాయులు పెద్దన్న, సోమన్న, శ్రీనివాస్, అంకం శ్రీనివాస్, యాదగిరి రెడ్డి, సీతారామ్, పాఠశాల విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## ఘనంగా ప్రముఖ న్యాయవాది ఎం,ఏరహీం జన్మదిన వేడుకలు



భువనగిరి, మే1 ప్రజాజ్యోతి : భువనగిరి పట్టణ ప్రముఖ సీనియర్,న్యాయవాది అంజుమన్ ఇస్లాహుల్ ముస్లిమిన్,యాదాద్రిభువనగిరి జిల్లా అధ్యక్షులు,ఎం ఏ రహీం, జన్మదిన వేడుకలను వారి నివాసం లో అంజుమన్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్బంగా ముఖ్య అతిధిగా హాజరైన మైనారిటీ జర్నలిస్ట్ ఫెడరేషన్ యాదాద్రి జిల్లా అధ్యక్షులు ఇంతియాజ్ వారికి శుభాకాంక్షలు తెలిపి సన్మానించడం జరిగింది అనంతరం ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు ఉచితంగ,న్యాయ సేవలు అందిస్తూ,పేద ముస్లిం మైనారిటీ మరియు ఇతర వర్గాలకు చదువు విషయం లో,పేద మహిళల పెళ్లిలకు ఆర్థికంగా సహాయం అందిస్తూ మంచి పేరు సంపాదిం చుకున్నారని అన్నారు.అలాగే పేద ప్రజలకు నిరంతరం గా ఉచిత న్యాయ సేవలు అందిస్తున్న న్యాయవాది రహీం నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో ఆయురా రోగ్యాలతో సదా వర్ధిల్లాలని ఇటువంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమం లో హనీఫ్ మెమన్,అమీన్ మెమన్,ఫకీర్ కొండల్ రెడ్డి,ఆబేద్ అలీ,జలీల్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా జ్యోతి వార్తకు స్పందన

మోతె జూన్ 1(ప్రజా జ్యోతి): కనీస వసతులు లేకుం డా మండుటెండలు నిడవనీడ లేకుండా త్రాగేందుకు నీరు లేక ఉపాధి హామీ కూలీలకు కనీస వసతులు కరువయ్యాయని మే 31 తారీకున ప్రజా జ్యోతి దినపత్రిక లో ప్రచురించిన కథనానికి అధికారులు తక్షణమే స్పందించి నీడ కోసం టెంట్ ను, చల్లటి మంచి నీటి సదుపాయన్ని ఏర్పాటు చేయ డంతో పాటు ఓఆర్ఎస్ జూసులను కూలీలకు అందుబాటులో ఉంచారు. తక్షణమే ఈ సదుపాయాలను అందుబాటులో తెచ్చిన అధికారులకు ఉపాధి హామీ కూలీలు కృతజ్ఞతలు తెలపడంతో పాటు పలు సామాజిక కథనాలను వెలికి తీస్తున్న ప్రజా జ్యోతి దినపత్రికకు పలువురు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలుపుతూ అభినందించారు.



ప్రజాజ్యోతి
01 Jun 2024 - Page 10
ఉపాధి హామీ కూలీలకు కనీస వసతులు కరువు

## మానవత్వం చాటుకున్న కొండ మల్లేపల్లి ఎస్సై రామ్మూర్తి

కొండ మల్లేపల్లి జూన్ 01 ప్రజా జ్యోతి: మానవత్వం చాటుకున్న కొండమల్లేపల్లి ఎస్ఐ ముత్యాల రామ్మూర్తి. శనివారం మధ్యాహ్నం సుమారు 12 గంటల సమయంలో జోగ్య తండా దగ్గర బొడిగపాక లింగయ్య అను వ్యక్తి రోడ్డు ప్రమాదానికి గురి అయ్యి రోడ్డు పక్కన పడి ఉండగా సమాచారం తెలుసుకున్న కొండమల్లేపల్లి ఎస్ఐ ముత్యాల రామ్మూర్తి సిబ్బందితో తన వాహనంలో అక్కడికి వెళ్లి వ్యక్తిని పరిశీలించి తీవ్ర గాయాలతో ఉన్నందున అత్యవసర చికిత్స అవసరం ఉన్నందున 108 వచ్చేసరికి ఇట్టి వ్యక్తి ఆరోగ్య పరిస్థితి విషమిస్తుందని తెలుసుకున్న ఎస్ఐ వెంటనే స్పందించి స్టేషన్ వాహనంలోనే అట్టి వ్యక్తిని దేవరకొండ హాస్పిటల్ తరలించడం జరిగింది.మంచి మనసుతో రోడ్డు ప్రమాదానికి గురి అయిన బాధితుడిని స్వతహాగా తన వాహనంలో ఆసుపత్రి తరలించిన ఎస్ఐ కొండమల్లెపల్లి రామ్మూర్తి అక్కడికి వచ్చిన వారు చూసి అభినందించడం జరిగింది. సామాజిక మాధ్యమాలలో ఈ విషయాన్ని తెలుసుకున్న పలువురు మండల ప్రముఖులు , ప్రజా ప్రతినిధులు,మండల ప్రజలు ఎస్సై రామ్మూర్తిని అభినందించారు.







## శోభాయమానంగా 'హనుమాన్ జయంతోత్సవాలు'



భూదాన్ పోచంపల్లి, జూన్ 01 (ప్రజాజ్యోతి): పట్టణ కేంద్రంలో అలాగే మండల పరిధిలోని గ్రామాల్లో శోభాయ మానంగా హనుమాన్ జయం తోత్సవాలను భక్తులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భం గా పట్టణ కేంద్రంలోని మార్కండేయ స్వామి దేవాలయంలో విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ ఆధ్వర్యంలో హనుమాన్ జయంతోత్సవాలలో భాగంగా సామూహికంగా హనుమాన్ చాలీసా పారాయణాన్ని 40 సార్లు నిర్వహించారు. స్వామివారికి అభిషేకం నిర్వహించారు ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ మండల అధ్యక్షుడు కటకం తుకారం, చిక్క విష్ణు, ప్రధాన కార్యదర్శి ఎలగందుల నరసింహ, జిల్లా గోరక్ష ప్రముఖు బల్ల దుర్వాసులు, పట్టణ బజరంగ్ల అధ్యక్షుడు చిట్టిమల్ల ప్రవీణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి కస్తూరి అనిల్ కుమార్,మార్కండేయ స్వామి దేవాలయం అధ్యక్షుడు బడుగు చండీకేశ్వర్, ఉపాధ్యక్షుడు భోగ చంద్రశేఖర్ ప్రధాన కార్యదర్శి రుద్ర బాలరాజు కోశాధికారి మంగళపల్లి రాజా రమేష్, నాయకులు నోముల అశోక్, చక్రాల నరసింహ, రుద్ర వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ భక్తాంజనేయ స్వామి జయంతి వేడుకలు



పెన్ పహాడ్ ప్రతినిధి జూన్ 01(ప్రజాజ్యోతి): మండల కేంద్రలోని వివిధ గ్రామాలలో హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.అందులో భాగంగా చీదేళ్ల గ్రామంలో కొలువైఉన్న శ్రీ భక్తాంజనేయ స్వామి జయంతి వేడుకలను ఆలయ పూజారి వారణాసి భాస్కర్ శర్మ ఆధ్వర్యంలో ఉదయం సుప్రభాత సేవలుహనుమాన్ మూలవిరాట ఉత్సవమూర్తు కి పంచామృత అభిషేకాలు లక్షఆకుపూజ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. తదనంతరం శ్రీ భక్తాంజనేయ స్వామి ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్న ప్రసన్న వితరణ కార్యక్రమం(అన్నదాన) కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు జూలకంటి వెంకటరెడ్డి, మాజీ సర్పంచ్ పరెడ్డి సీతారాం రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ వెన్న సీతారాంరెడ్డి, మాజీ ఎంపిటిసి గుర్రం అమృతారెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఎడ్ల వెంకట్ రెడ్డి, రణబోతు శ్రీనివాస్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కీర్తి వెంకట్రావు, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి దొంత గాని రాంబాబుగౌడ్, వరికళ్ళ శ్రీను, వెన్న గోపిరెడ్డి, గుర్రం గోపాల్ రెడ్డి, జూలకంటి శ్రీనివాస్ రెడ్డి, మడ్డి అంజిబాబు, మోదుగు నర్సిరెడ్డి దేవాలయ కమిటీ చైర్మన్ పోతుగంటి మల్లికార్జున్ రావు, సురభి వెంకటేశ్వర్లు, జాల సైదులు, చిట్యాల ఉపేందర్ రెడ్డి, చినపంగి తిరపయ్య భక్తాంజనేయ స్వామి ట్రస్టు సభ్యులు గ్రామ ప్రజలు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని హనుమాన్ జయంతి వేడుకలను విజయవంతం చేశారు.

### ఈ నెల 10న హైదరాబాదులో

# ఉపాధి హామీ చట్ట రక్షణ రాష్ట్ర సదస్సు

**వ్యకాస రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య**



మిర్యాలగూడ, జూన్ 01,( ప్రజా జ్యోతి ):ఎన్నో పోరాటాల ఫలితంగా వచ్చిన ఉపాధి హామీ చట్టాన్ని మోడీ ప్రభుత్వం నీరుగారిచి నిర్వీర్యం చేస్తుందని చట్టాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత ఉపాధి కార్మికులపై ఉందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య అన్నారు. శనివారం మిర్యాల గూడలోని సుందరయ్య భవన్లో జరిగిన ఉపాధి హామీ చట్టరక్షణ సదస్సులో పాల్గొని మాట్లాడారు. మోడీఅధికారంలోకి వచ్చిన తర్వాత ఉపాధి హామీ చట్టానికి నిధులు తగ్గించి క్రమేపీ చట్టం లేకుండా చేస్తున్నాడని ఆరోపించారు. మోడీ విధానాలను తిప్పి కొట్టాల్సిన బాధ్యత కార్మికులపై ఉందన్నారు. వ్యవసాయ రంగంలోకి యంత్రాలు రావడంతో పని దినాలు తగ్గిపోయాయని గ్రామీణ ప్రాంతంలో ఉన్న కార్మికులు ఉపాధి పై ఆధారపడి జీవనం కొనసాగించాల్సిన పరిస్థితి ఏర్పడిందని చెప్పారు. 2014 ఎన్నికల ముందు మోడీ.స్విస్ బ్యాంకు లో ఉన్న నల్లధనాన్ని తీసుకువచ్చి భారతీయుల అకౌంట్లో ఒక్కొక్కరికి15 లక్షలు వేస్తానని చెప్పి ఎన్నికల్లో వాగ్దానం చేసి పది సంవత్సరాలు గడిచిన వేయలేదన్నారు.కనీసం నల్లధనాన్ని దాచుకున్న వారి పేర్లను బయట పెట్ట లేదని విమర్శించారు.ఉపాధి హామీ చట్టానికి నాటి నుండి నేటి వరకు ప్రతి సంవత్సరం బడ్జెట్లో కోత విధిస్తూ 2 లక్షల కోట్లు అవసరం ఉండగా ఈ సంవత్సరం బడ్జెట్లో 63 వేల కోట్లు మాత్రమే కేటాయించడం జరిగిందన్నారు. దీని ఫలితంగా గత సంవత్సర ఈ సంవత్సరం పనిచేసిన కూలీలకు నేటికీ బిల్లులు చెల్లించలేదని ఆవేదన వ్యక్తంచేశారు.వ్యవసాయ పేదలకు ఉపాధి హామీ చట్టాన్ని దూరం చేయాలని ఉద్దేశంతోటే నిధులు తగ్గిస్తురన్నారు. ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు ఇచ్చి ఈ దేశంలో ఉన్న నిరుద్యోగాన్ని నిర్మూలిస్తానని చెప్పిన ఆయన అధికారంలో వచ్చాకా 2 కోట్ల నిరుద్యోగులు నేటికి 14 కోట్లకు చేరిపోయారన్నారు.ఏ ఒక్కరికి ఉద్యోగం ఇవ్వకపోగా ప్రభుత్వ రంగ సంస్థలు లాభాల్లో నడుస్తున్న పరిశ్రమలన్నీ మూత వేసి సుమారు 18కోట్ల మందిని నిరుద్యోగుల్ని తయారుచేసిన ఘనత మోడీ ప్రభుత్వాన్నిదని తెలిపారు, జూన్ 10న హైదరాబాదులోని సుందరయ్యజ్ఞానికి కేంద్రంలో ఉపాధి హామీ చట్ట రక్షణకై రాష్ట్ర సదస్సు నిర్వహిస్తున్నట్లు ఈ సదస్సు కు రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖమంత్రి సీతక్క,గ్రామీణ అభివృద్ధి రూరల్ డెవలప్మెంట్ కమిషనర్ అనితా రామచంద్రన్ హాజరవుతున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యకాస రాష్ట్ర కమిటీ సభ్యులు పిల్లుట్ల సైదులు అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో జిల్లా సహాయ కార్యదర్శి కందుకూరి కోటేష్, జిల్లా ఉపాధ్యక్షులు బొడ్డు బాల సైదులు, జిల్లా కమిటీ సభ్యులు అందుగుల హనుమంతు, పెంటమల్ల సుకన్య, నాయకులు బొడ్డుపల్లి అంజయ్య చారి, చౌగోని శేఖర్, కన్నెగంటి సీతారాములు, మారయ్య, అలివేలు, పూలమ్మ తదితరులు పాల్గొన్నారు.



## గన్ పార్క్ వద్ద అమరవీరులకు నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి

భువనగిరి,మే 1ప్రజాజ్యోతి : కేసిఆర్ పిలుపు మేరకు "తెలంగాణ దశాబ్ది ఉత్సవాల"ముగింపు సంధర్బంగా.భువనగిరి మాజీ శాసన సభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని గన్ పార్క్ అమరవీరుల స్థూపం వద్ద పుష్ప గుచ్చలు సమర్పించి కొవ్వ త్తులతో అమరులకు ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్ప డడానికి ఎందరో మహనీయులు తమ ఆత్మ బలిదానాలు ఇచ్చారని ముఖ్యంగా,విద్యార్థులు బలిదానాల వల్లే ఈరోజు తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు జరిగిందని అన్నారు.అలాగే కెసిఆర్ తెలంగాణ రాష్ట్ర సాధనకై కెసిఆర్ ఎంతో కృషి చేసారని అన్నారు.కెసిఆర్ తెచ్చి పెట్టిన రాష్ట్రం లో కాంగ్రెస్ పార్టీ,రాజ్యాధికారం పొంది ప్రజలకు అమరులకు ఎటువంటి న్యాయం చేయడం లేదని వాపోయారు ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే వెంట పట్టణ అధ్యక్షులు,నాగారం కిరణ్ కుమార్,నాయకులు తాడేం రాజశేఖర్, యువజన నాయకులు నాగారం సూరజ్ సైదులు తదితరులు పాల్గొన్నారు

## ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలి - సిఐటియు ఆధ్వర్యంలో వినతి



మిర్యాలగూడ, జూన్ 01,( ప్రజా జ్యోతి ):పెండింగ్ లో ఉన్న ఆశ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి పట్టణ కన్వీనర్ తిరుపతి రామ్మూర్తి కోరారు. శనివారం సిఐటియు ఆధ్వర్యంలో పట్టణంలోని బంగారుగడ్డ పిహెచ్సి సెంటర్లో డాక్టర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వాలు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలుపరచాలని డిమాండ్ చేశారు. ఆశ వర్కర్లకు కనీస వేతనం 18వేలు ఇవ్వాలని ప్రతి నెల రెండో తేదీన పారితోషకం ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఆశా వర్కర్లకు 50 లక్షల ఇన్సూరెన్స్ అవసరం కల్పించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ ఐదు లక్షలు ఇవ్వాలని, చనిపోయిన ఆశ వర్కర్ల కుటుంబానికి మట్టి ఖర్చుల కింద 50 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పెండింగ్లో ఉన్న అనేక సమస్యలను పరిష్కరించి న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు బంటు రామారావు ఆశ వర్కర్ పద్మ, కవిత, రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# అన్నదానం పుణ్యకార్యం





కోదాడ టౌన్ జూన్ 1 ( ప్రజా జ్యోతి): కోదాడ మండల పరిధిలోని నల్లబండ గూడెం గ్రామంలోనీ లింగమంతుల స్వామి గుట్టపై ఉన్న ఆంజనేయస్వామి దేవాలయంలో ఆంజనేయ స్వామి జయంతి సందర్భంగా ఆంజనేయ స్వామి కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ముంద్ర రంగారావు, ముంద్ర రామారావు, ముంద్ర శివరామకృష్ణ, మాజీ ఎంపీటీసీ అలసగాని శరబేశ్వరావు, నేలమల్లి నారాయణ, ముంద్ర రమేష్ ,ముంద్ర శ్రీనివాసరావు, ముంద్ర గోపి, నల్లపాటి ఆదినారాయణ, నల్లపాటి నరసింహారావు, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు

# 108 లీటర్ల పాలతో ఆంజనేయ స్వామికి అభిషేకాలు

## మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు

కోదాడ టౌన్ జూన్ 1 (ప్రజా జ్యోతి): మండల పరిధిలోని ద్వారకుంట గ్రామంలో వేంచేసియున్న 18 అడుగుల ఎత్తు గల ఆంజనేయస్వామి విగ్రహానికి హనుమాన్ జయంతి సందర్భంగా 108 లీటర్ల పాలతో అభిషేకం కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వంగిపురపు పవన్ కుమార్ అర్చకుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, పంచామృత అభిషేకం, పూలాభిషేకం, తులసి ఆకులు తమలపాకులు తో అభిషేకాలు నిర్వహించారు . భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాలను తిలకించారు.





అనంతరం దేవాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్నేని వెంకటరత్నం బాబు, మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పత్తిపాక కృష్ణ గురుస్వామి, రావెళ్ల కృష్ణారావు మాలతి దంపతులు, వెంకటరమణారావు, ఉమామహేశ్వరరావు, రామారావు, శివ, రామ్మూర్తి ,రాంబాబు, పాలకి సురేష్, బ్రహ్మయ్య, కరుణాకర్, తదితరులు పాల్గొన్నారు.



## హనుమాన్ జయంతి సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ దంపతుల ప్రత్యేక పూజలు

మిర్యాలగూడ, జూన్ 01,( ప్రజా జ్యోతి ): హనుమాన్ జయంతి సందర్భంగా శనివారం మిర్యాలగూడ పట్టణంలోని పలు దేవాలయాలలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బి ఎల్ ఆర్ ),సతీమణి మాధవి లు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివాలయం వీధిలో ఉన్న ప్రధాన ఆంజనేయ స్వామి ఆలయం, శాంతినగర్ లో ఉన్న సీతారామాంజనేయ స్వామి దేవాలయాలను ఎమ్మెల్యే దంపతులు సందర్శించారు. ఈ సందర్భంగా పూజారులు ఆంజనేయ స్వామికి ఇష్టమైన ఆకు పూజను నిర్వహించారు. తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే దంపతులను దేవాలయ కమిటీ వారు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.




## ఘనంగా ప్రముఖ సీనియర్ న్యాయవాది ఎం,ఏరహీం జన్మదిన వేడుకలు

భువనగిరి,మే1 ప్రజాజ్యోతి : భువనగిరి పట్టణ ప్రముఖ సీనియర్,న్యాయవాది అంజుమన్ ఇస్లాహుల్ ముస్లిమిన్,యాదాద్రిభువనగిరి జిల్లా అధ్యక్షులు,ఎం ఏ రహీం, జన్మదిన వేడుకలను వారి నివాసం లో అంజుమన్ కమిటీ సభ్యులు ఎండీ ఆ బే ద్ అలీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. అనంతరం వారికి పూల బొకేలు అందజేసి శు భాకాంక్షలు తెలిపి సన్మానించడం జరిగింది ఈ సందర్భంగా ఆబే ద్ అలీ మాట్లాడుతూ పేద ప్రజల ఆశ జ్యోతి,పేద ప్రజలకు ఉచితంగ, న్యాయ సేవలు అందిస్తూ,పేద ముస్లిం మైనారిటీ మరియు ఇతర వర్గాలకు చదువు విషయం లో,కానీ పేద మహిళల పెళ్లిలకు వారికి ఆర్థికంగా సహాయం అందిస్తూ మంచి పేరు సంపాదిం చుకున్నారని అన్నారు.అలాగే పేద ప్రజలకు నిరంతరం గా ఉచిత న్యాయ సేవలు అందిస్తున్న న్యాయవాది రహీం నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో ఆయురా రోగ్యాలతో సదా వర్ధిల్లాలని ఇటువంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షిం చారు.ఈ కార్యక్రమం లో అంజుమన్ కమెటి సభ్యులు హనీఫ్ మెమన్,అమీన్ మెమన్,అడ్వాకెట్ వసీమ్ ఇక్బాల్ చౌదరీ,ఫకీర్ కొండల్ రెడ్డి,ఆబేద్ అలీ,జలీల్ వసీమ్ కాజమ్ తదితరులు పాల్గొన్నారు.

## మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు



నాగారం జూన్ 01 ప్రజా జ్యోతి: నాగారం మండల కేంద్రంలో మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి బాణసంచా పేల్చి , అనంతరం గ్రామంలోని వృద్ధులకు నిరుపేదలకు పండ్ల పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు బిక్కి శ్రీనివాస్ మాట్లాడుతూ ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు వర్ధిల్లుతూ,మంత్రి పదవి చేపట్టాలని కోరారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు కదారి సోమయ్య, ఆకుల శ్రీనివాస్గౌడ్,చిప్పలపల్లి ఉపేందర్,కొమ్ము యాకస్వామి,చిప్పలపల్లి శివ తదితరులు పాల్గొన్నారు.



## రాజి మార్గమే రాజ మార్గం


### యాదాద్రి జిల్లా,ప్రధాన న్యాయ మూర్తి ఏ,జయరాజు



భువనగిరి,మే 1 (ప్రజాజ్యోతి): జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ యాదాద్రి భువనగిరి అధ్యక్షులు మరియు ప్రధాన జిల్లా న్యాయమూర్తి జయ రాజు,భువనగిరిలోని సబ్ జైలును సందర్శించారు. జైలులోని స్థితిగతులు, ఖైదీలకు అందిస్తున్న వసతులు,న్యాయ సహాయం అంశాలపై సమీక్షించి తగు సూచనలు చేశారు.ఈ జైలు సందర్శన కార్యక్రమం లో కార్యదర్శి,ప్రధాన సీనియర్ సివిల్ జడ్జ్ వి.మాధవిలత, జైలు పర్యవేక్ష ణాధికారి పూర్ణచందర్ పాల్గొన్నారు. అలాగే జూన్ 8వతేదీన జాతీయ లోక్ అదాలత్ జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ, యాదాద్రి భువనగిరి అధ్యక్షులు మరియు ప్రధాన జిల్లా న్యాయమూర్తి జయరాజు నిన్నటిరోజున యాదాద్రి భువనగిరి డి.సి.పి.యం. రాజేష్,చంద్ర,డిప్యూటీ కలెక్టర్ జయశ్రీలతో రాజీ పడదగు క్రిమినల్ కేసులు మరియు భూసేకరణ కేసుల పరిష్కా రానికి తీసుకొంటున్న చర్యలు మరియు జూన్ 8వతేదీ రోజున జరిగే జాతీయ లోక్ అదాలత్ లలో అత్యదిక కేసుల పరిష్కారానికై కృషి చేయాలని తెలిపారు.ఈ జాతీయ లోక్ అదాలత్ లో రాజీపడదగు అన్ని క్రిమినల్ సివిల్,ట్రాఫిక్ చలాన,ఎక్సైజ్ కేసులు,బ్యాంకు లావాదేవిల, టెలిఫోన్ బకాయిలు,చెక్ బౌన్స్ కేసులు,అన్ని సివిల్ తగాదాలు పరిష్కరిం చనున్నట్లు జిల్లా వ్యాప్తంగా అన్ని కోర్టుల ప్రాంగాణములలో జూన్ 8వ తేది ఉదయం 10 గం.ల నుండి నిర్వహిం చనున్నట్లు తెలిపారు.

## ప్రజా జ్యోతి కథనానికి స్పందించిన విద్యాధికారి

అనంతగిరి జూన్1 ( ప్రజా జ్యోతి): ఉపాధ్యాయ కార్యకలాపాలకు నిరుపయోగంగా విద్యాధికారి భవనం అనే కథనం శుక్రవారం ప్రచురితమై కథనానికి విద్యాశాఖ అధికారులు స్పందించారు. విద్యాధికారి కార్యాలయంలో తాళాలు తీయించి గదులను శుభ్రం చేయించారు. నేటినుండి మండల ప్రభుత్వ విద్యా వనరుల కేంద్రాన్ని సద్వినియోగం చేసుకుంటున్నట్లు తెలిపారు.



జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
01 Jun 2024 - Page 7

ఉపాధ్యాయ కార్యక్రమాలకు నిరుపయోగంగా విద్యాధికారి భవనం

అనంతగిరి మే31 (ప్రజాజ్యోతి): మండల కేంద్రంలో విద్యాధికారి భవనాన్ని నిర్మించి ఏళ్ళు గడుస్తున్న పాఠశాల కార్యక్రమాల నిర్వహణకు ఉపయోగం లేకుండా పోయింది. ఈ భవనం నేటికీ అందుబాటులో రాలేదు జిల్లా విద్యాధికారి ఆదేశాల మేరకు మండల వ్యాప్తంగా బడిబాట కార్యక్రమం ప్రారంభించేందుకు మండల విద్యాధికారి ఇక్కడ నుండే ఆదేశాలు జారీ చేయాలి ఈ మేరకు జూన్ ఒకటవ తేదీ నుండి కార్యాచరణ అమలుకు ఉపాధ్యాయులంతా సన్నద్ధ కావాల్సి ఉంది. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం విద్యాధికారులు ఉపాధ్యాయులు అందరి భాగస్వామ్యంతో సర్కారు బడుల్లో విద్యార్థి సంఖ్యను పెంచేందుకు కృషి చేయాలి. సర్కారు బడుల్లో ఉచిత పాఠ్య పుస్తకాలు రాత పుస్తకాలు రెండు జతల దుస్తులు మధ్యాహ్న భోజనం లాంటి పథకాలు అందించాలంటే ఈ భవనం నేటికీ అందుబాటులోకి రాలేదు.గత ప్రజా ప్రతినిధులు ప్రారంభించిన విధి నిర్మాణాలకు నోచుకోలేదని మండల ప్రజలు ఆరోపించారు. కొత్త ప్రభుత్వం కొలువు తీరడంతో గతంలో మాదిరిగా కాకుండా నేటికైనా విద్యాధికారి విధులను కొనసాగించాలని కోరుతున్నారు. కొత్తగా మండలం ఏర్పడ్డ నాటి నుండి ప్రభుత్వ పాఠశాలల విద్యాధికారులు కోదాడ , నడిగూడెం విద్యాధికారులకు బాధ్యతలు అప్పగించడంతో కార్యకలా పాలు నిర్వర్తిస్తున్నారు. పూర్తిస్థాయిలో కార్యకలాపాలు కొనసాగించేందుకు విద్యాధికారితోపాటు కార్యాలయానికి పని కల్పించాలి. ఉపాధ్యాయులు పలు అంశాలపై చర్చించుకునేందుకు ఈ కార్యాలయాన్ని ఉపయోగించు కోకపోవడం బాధాకరమైన విషయమని అంటున్నారు. మండలంలో పలు కార్యాలయాల కొరత ఉన్నప్పటికీ నిర్మాణం చేసుకున్న కార్యాలయని నిరుపయోగంగా ఉంచుకోవడం కంటే మరో ప్రభుత్వ కార్యాలయానికి వెసులుబాటు కల్పిస్తే మండల అభివృద్ధికి దోహదం చేసినట్లు అవుతుందని మండల ప్రజలు వాపోతున్నారు.




## పల్లె దవాఖానకు సీలింగ్ ఫ్యాన్ బహూకరించిన మోత్కుపల్లి నవీన్



రాజపేట జూన్ 1 (ప్రజా జ్యోతి) రాజాపేట మండలం పారుపల్లి పల్లె దవాఖానకు మోత్కుపల్లి యాదయ్య జ్ఞాపకార్థంగా అయన కుమారుడు మోత్కుపల్లి నవీన్ కుమార్ సీలింగ్ ఫ్యాన్ శనివారం బహూకరించారు. ఈ కార్యక్రమంలో బిసి నేత ప్రవీణ్ కుమార్, గ్రామ పెద్దలు మోత్కుపల్లి బాల నరసయ్య, రావుల శ్రీనివాస్, గ్రామ యువకులు జూకంటి జానకిరాములు, భూపతి బాలకిషన్, కదారి శ్రీకాంత్, తాళ్లపల్లి శివాజీ వైద్య సిబ్బంది చైతన్య, సులోచన తదితరులు పాల్గొన్నారు. మోత్కుపల్లి నవీన్ ను పలువురు అభినందించారు

## సూర్యాపేట శాసనసభ్యులు కలిసిన నాగారం ఎన్నారై గుండగాని భరత్ కుమార్

నాగారం జూన్ 01 ప్రజా జ్యోతి: వ్యక్తిగత పనుల నిమిత్తమై లండన్ వెళ్లిన రాష్ట్ర మజీమంత్రివర్యులు, సూర్యా పేట శాసన సభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి ని కలిసిన టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు గుండగాని అంబయ్య కుమారుడు ఎన్నారై గుండగాని భరత్, శనివారం లండన్ లో ఆయన పాటు పలువురు తెలంగాణ ఎన్నారై లు జగదీశ్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి, తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపినట్లు తెలిపారు.





# ఘనంగా వేముల వీరేశం జన్మదిన వేడుకలు

నార్కట్ పల్లి జూన్ 1( ప్రజా జ్యోతి) నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం జన్మదిన వేడుకలను కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు బత్తుల ఉషయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మాజీ జెడ్పిటిసి సభ్యులు దూదిమెట్ల సత్తయ్య యాదవ్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు పాశం శ్రీనివాస్ రెడ్డి, సట్టు సత్తయ్య కాంగ్రెస్ పార్టీ నేతలు ,కార్యకర్తలు కేక్ కట్ చేసి ఒకరినొకరు తినిపించుకున్నారు. భారీ సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు అభిమానులు తమ అభిమానాన్ని చాటుకొని మానసిక వికలాంగుల ఆశ్రమంలోని పిల్లలకు పండ్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దూదిమెట్ల స్రవంతి వెంకటేశ్వర్లు, వడ్డే భూపాల్ రెడ్డి, పుల్లెంల అచ్చాలు, ప్రజ్ఞాపురం సత్యనారాయణ, శ్రవణ్, నేతగాని కృష్ణ, దైద నాగరాజు, చిరుమర్తి ధర్మయ్య, వేముల సత్తయ్య, ఐత రాజు యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

# అమరవీరుల ఘనంగా నివాళులు అర్పించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు

భువనగిరి,మే 1(ప్రజాజ్యోతి): కేసిఆర్ పిలుపు మేరకు "తెలంగాణ దశాబ్ది ఉత్సవాల"ముగింపు సంధర్భంగా. భువనగిరి పట్టణ బి ఆర్ ఎస్ కమెటీ ఆధ్వర్యంలో పట్టణం లో ఉన్న అమరవీరుల స్థూపం వద్ద పుష్ప గుచ్చాలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్ప డడానికి ఎందరో మహ నీయులు తమ ఆత్మ బలిదానాలు ఇచ్చారని ముఖ్యంగా,విద్యార్థుల బలిదానాల వల్లే ఈరోజు తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు జరిగిందని అన్నారు.అలాగే కెసిఆర్ తెలంగాణ రాష్ట్ర సాధనకై కెసిఆర్ ఎంతో కృషి చేసారని అన్నారు.కెసిఆర్ తెచ్చి పెట్టిన రాష్ట్రం లో కాంగ్రెస్ పార్టీ,రాజ్యాధికారం పొంది ప్రజలకు అమరులకు ఎటువంటి న్యాయం చేయడం లేదని మోడీ యోగి లాగా నామకరనా లు చేస్తూ కాలయాపన చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమం లో వెంట పట్టణ అధ్యక్షులు,కిరణ్ కుమార్,మాజీ మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు వైస్ చైర్మన్ చింతల కిష్టయ్య మాజీ లైబ్రరీ చైర్మన్ డాక్టర్ అమరేందర్ రైతు సమితి మాజీ చైర్మన్ కొలుపుల అమరేందర్,కౌన్సిలర్ ఖాజా అజీమోద్దీన్ కుశంగుల రాజు మైనారిటీ నాయకులు ఇక్బాల్ చౌదరీ బబ్లు(మజహర్ ) ఇస్మాయిల్ ముజీబ్,కాజమ్ నాగులు,మండల అధ్యక్షులు జనగాం,పాండు,యువజన నాయకులు నాగారం సూరజ్, సైదులు సుభాష్ తదితరులు పాల్గొన్నారు.



# కూచిపూడి హనుమాన్ ఆలయానికి పోటెత్తిన భక్తులు

**కూచిపూడి లో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు**
**జై శ్రీరామ్ జై హనుమాన్ నినాదాలతో మార్మోగిన ఆలయం**



కోదాడ టౌన్ జూన్ 1 (ప్రజా జ్యోతి): జై శ్రీరామ్, జై హనుమాన్ అంటూ నినాదాలతోహోకోదాడ మండల పరిధిలోని కూచిపూడి లో గల స్వయంభుగా వేలసిన శ్రీ భక్త కోదండరామ స్వామి, శ్రీ లక్ష్మీనరసింహస్వామి, వానర మారుతిహోఆంజనేయ స్వామి దేవాలయంలో హనుమాన్ జయంతి వేడుకలను ఆలయ కమిటీ నిర్వాహకులు కందికొండ. సాయిబాబా ఆధ్వర్యంలో శనివారం వైభవంగా నిర్వహించారు. స్వామివారికి తెల్లవారుజామునుండే ఆలయ అర్చకులుహోపంచామృత అభిషేకాలు, పుష్పాలంకరణ,ఆకు పూజ, హనుమాన్ హెూమం వంటి పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.ఇక్కడ హనుమాన్ దేవాలయం స్వయంభుగా కొలువు తీరడంతో భక్తులు కోరుకున్న కోరికలు తిరుతాయని ప్రజల్లో పూర్తి నమ్మకం ఆంధ్ర సరిహద్దున ఉండడంతో రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు స్వామి వారిని దర్శించుకొని దేవాలయ ప్రాంగణంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. కాగా ఎర్రవరం పందు స్వామిహోఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు జరిపిహో భక్తులను ఆశీర్వదించారు. అనంతరం భక్తులకు తీర్థ, ప్రసాదాలు పంపిణీ చేశారు.

# కోదండ రామాలయంలో ఘనగా ఆంజనేయ స్వామి జయంతి ఉత్సవం



పాలక వీడు, జూన్ 1(ప్రజా జ్యోతి ): మండల పరిధిలోని జాన్ పహాడ్ గ్రామంలోవేంచేసి ఉన్న శ్రీ కోదండ రామాలయంలో హనుమాన్ జయంతి సందర్భంగా, ఆంజనేయ స్వామికి కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో శనివారం రోజున నది కళశ, పంచామృత అభిషేకం, విశేష అలంకరణ, పూజలు పూలాభిషేకం, తులసి ఆకులు, తమలపాకులు తో అభిషేకాలు, సింధూరం తో అర్చన, మహా నివేదన, మంగళ నీరాజన తీర్థ ప్రసాదగోష్టి తోఇట్టి కార్యక్రమాలు పాంచ రాత్ర ఆగమోక్త ప్రకారం చే వేద పండితులు యజ్ఞచార్యులు ఆలయ అర్చకులు శ్రీమన్ తిరునగిరి జగదీషా చార్యులు వారి బృందం చే అత్యంత అంగరంగ వైభోగంగా జరిపెను. ఇట్టి ఆలయ కమిటీ చైర్మన్ పేరూరి నాగయ్య, ఆలయ కమిటీ సభ్యులు ఊట్ల నాగేశ్వర రావు,తాయి సైదులు, బొమ్మకంటి నాగరాజు, అంబటి శేషు, పేరూరి సైదులు, ఆవులమంద నాగేశ్వర రావు, గ్రామ పెద్దలు, మహిళలు, భక్తులు విశేషంగా పాల్గొని స్వామి వారి అనుగ్రహన్ని పొందారు.

# ఎన్నికల భత్యం పూర్తిస్థాయిలో చెల్లించాలంటూ ఆర్డీవో కార్యాలయం ఎదుట బిఎల్ఓల ఆందోళన



మిర్యాలగూడ,జూన్ 01,( ప్రజా జ్యోతి ): ఎన్నికల విధులలో పాల్గొన్న తమకు వెంటనే పూర్తి స్థాయిలో భత్యం చెల్లించాలని డిమాండ్ చేస్తూ స్థానిక రెవెన్యూ డివిజన్ కార్యాలయం ముందు బిఎల్ఓలైన అంగన్వాడీ టీచర్లు శనివారం ఆందోళన నిర్వహించి కార్యాలయ పరిపాలన అధికారి లక్ష్మికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల విధుల్లో భాగంగా ఓటర్ స్లిప్పుల పంపిణీ మొదలు పోలింగ్ ఆయిపోయే వరకు పనులు చేయించారని, డబ్బులు ఇవ్వలేదన్నారు. మూడు ఎలక్షన్ల లో తమతో పనులు చేయించుకొని మాకు ఎటువంటి భత్యం చెల్లించలేదన్నారు. తమ ఆవేదన తెలిపేందుకే ఆర్డిఓ ఆఫీస్ కి రావడంజరిగిందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బిఎల్ఓలకు వెయ్యి రూపాయలు ఇచ్చి చేతులు దులుపుకున్నారన్నారు. ఇప్పుడు డబ్బులు అడిగితే బడ్జెట్ వచ్చిన తర్వాత ఇస్తామంటున్నారన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి తమ పద్యం సకాలంలో అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఎల్ఓ లు సుజాత,బి.పార్వతి, స్వరాజ్యం,విజయ, తిరుమలేశ్వరి,పద్మ,సుల్తానా, రామానుజమ్మ, నాగమణి, రషీదా, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలు అమ్మితే చట్టపరమైన చర్యలు తప్పవు

**మండల ప్రత్యేక అధికారి. వేమూరి సతీష్ కుమార్**





నడిగూడెం, జూన్ 1, ప్రజా జ్యోతి: నకిలీ విత్తనాలు అమ్మితే చట్టపరిమైన సీరియల్ తీసుకుంటామని మండల ప్రత్యేక అధికారి, జిల్లా అటవీశాఖ అధికారి వేమూరి సతీష్ కుమార్ హెచ్చరించారు. మండల కేంద్రంలో టాస్క్ ఫోర్స్ టీం తో కలిసి విత్తన దుకాణాల్లో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విత్తనాల కృత్రిమ కొరత సృష్టించొద్దని జిల్లాకు సరిపోయే విత్తనాలు అందుబాటులో ఉన్నాయన్నారు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు.

శ్రీ లక్ష్మీ శ్రీనివాస, యాదగిరి లక్ష్మీ నరసింహా, శ్రీరామ ఏజెన్సీస్ విత్తన దుకాణాలను ఆకస్మిక తనిఖీ చేసి రికార్డు విత్తనాల నిల్వను, రికార్డులను పరిశీలించారు. నాణ్యమైన విత్తనాలను మాత్రమే అమ్మాలి విత్తనాలు విక్రయించేటప్పుడు రైతులకు విధిగా బిల్లులు ఇవ్వాలి విత్తనాల అమ్మకాలకు సంబంధించిన రికార్డులను తప్పనిసరిగా వ్రాయాలి రోజువారి రైతులకు విక్రయించే వివరాలు ప్రత్యేక రిజిస్టర్లు నమోదు చేయాలని డీలర్లకు పలు సూచనలు చేసారు. మండ లంలోని నాణ్యమైన విత్తనాలు కొనుగోలు చేయాల్సిన జాగ్రత్తలపై గ్రామాల్లో రైతులకు అవగాహన కల్పిస్తామన్నారు వివిధ విత్తన దుకాణాల్లో విత్తనాలు సరఫరా చేసే మార్గాలపై ప్రత్యేక నిగా ఉంచి కల్తీ విత్తనాలు సరఫరా కాకుండా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో తాహాహిల్దార్ హేమమాలిని, ఎస్ఐ అజయ్ కుమార్, వ్యవసాయ అధికారి రాజగోపాల్,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు...

# రాష్ట్రంలో ఉద్యమ ఆకాంక్షలు నెరవేరలేదు

**అమరులకు స్మృతి దీపం**
**అమరుల స్వప్నం ఇంకా మిగిలే ఉంది**
**అమరుల కలలను నెరవేర్చాలి..**
**పందుల సైదులుతెలంగాణ విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షులు**



నల్లగొండ, జూన్ 1, (ప్రజా జ్యోతి): ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం 1600 మంది ఆత్మబలిదానాలు చేసుకుంటే వచ్చిన రాష్ట్రంలో ఉద్యమ ఆకాంక్షలు నెరవేరలేదని తెలంగాణ విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షులు పందుల సైదులు అన్నారు. అమరుల కుటుంబాలకు ఈ పదేళ్ల కాలంలో కనీసం గౌరవం కూడా దక్కడం లేదన్నారు.

తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన నాటి నుండి ప్రతి ఏటా అమరులకు స్మృతి దీపం నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగానే తెలంగాణ ఆవిర్భవించి పదేళ్లు అవుతున్న సందర్భంగా శనివారం తెలంగాణ విద్యావంతుల వేదిక మరియు సామాజిక ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నల్లగొండ పట్టణంలోని అమరవీరుల స్థూపం వద్ద కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించి 'అమరులకు స్మృతి దీపం' వెలిగించి స్మరించుకోవడం జరిగింది.

ఈ సందర్భంగా పందుల సైదులు మాట్లాడుతూ... అమరుల కుటుంబాలకి ఇస్తానన్న ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వకుండా అవుట్ సోర్సింగ్ కాంట్రాక్టు ఉద్యోగాలతో సరిపెట్టారన్నారు.తెలంగాణ ఉద్యమ ట్యాగ్ లైనైన నీళ్లు నిధులు నియామకాలు సజీవంగానే ఉన్నాయన్నారు.సమైక్య పాలనలో కృష్ణా నదీ జలాలలో ఎంత వాటా దక్కిందో స్వరాష్ట్రంలో కూడా అంతే వాటా దక్కింది తప్ప అదనంగా ఒక టీఎంసీ కూడా రాలేదన్నారు. తెలంగాణలో మరి ముఖ్యంగా దక్షిణ తెలంగాణలో ప్రాజెక్టులను పెండింగ్ లోనే ఉన్నాయన్నారు. బడ్జెట్ కేటాయింపులు జరుగుతున్నాయి కానీ ఆచరణలో ఒక్క రూపాయి కూడా నిధులు విడుదల చేయలేదని దక్షిణ తెలంగాణ వివక్షత గురి ఐందన్నారు.ఆరు లక్షల కోట్ల అప్పు చేసినా తెలంగాణలో అభివృద్ధి జరుగ లేదన్నారు.ఆనాడు ఉన్నటువంటి ఆంధ్ర కాంట్రాక్టర్లే మెగా కృష్ణారెడ్డి మైహోం రామేశ్వరావులే తెలంగాణ నిధులను కూడా దోచుకుపోయారన్నారు.

గత ప్రభుత్వం చేసిన తప్పిదాలను నియంతృత్వ విధానాలను అమలు చేయకుండా నూతన ప్రభుత్వం తెలంగాణ ఉద్యమ ఆకాంక్షల పైన దృష్టి పెట్టి అభివృద్ధిలో ప్రజలను భాగస్వామ్యం చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర ఆవిర్భావానికి కారుకులైన ఉద్యమకారులను గౌరవించుకోవాలసిన బాధ్యత ఈ ప్రభుత్వంపై ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రం కోసం ప్రాణత్యాగం చేసిన అమరులను చరిత్రకి ఎక్కించాలన్నారు.తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీ మేరకు ఆ 250 గజాల ఇంటి స్థలాల పంపకాలను త్వరితగతిన ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు.

## అమరుల ఆకాంక్ష ఉద్యోగాల కల్పనే

డి.టి.ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎం.సోమయ్య మాట్లాడుతూ తెలంగాణ యువత కొట్లాడిందే ఉద్యోగాల కోసం కాబట్టి ఈ ప్రభుత్వం ఒక జంబో నోటిఫికేషన్ వేసి నిరుద్యోగుల గొంతుకగా నిలబడాలన్నారు. ఉద్యమాలు లేని తెలంగాణ రాష్ట్రం లేదు కాబట్టి ప్రజా ఉద్యమాలకు ప్రాధాన్యత ఇవ్వాలని గత ప్రభుత్వం ప్రజా ఉద్యమకారులపై పెట్టిన నల్ల చట్టాలను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.ఉద్యమ ఆకాంక్షలు నెరవేరినప్పుడే తెలంగాణ అమరవీరులకు నిజమైన నివాళి అవుతుంద న్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యావంతుల వేదిక నాయకులు ఎం.నాగయ్య,ఖుర్షీద్ మియా, జగతి, టి.వెంకటేశ్వర్లు,వెంకులు,ఏడుకొండలు, కె.వీరయ్య, కాశయ్య, ఆర్ విజయకుమార్,పివైఎల్ రాష్ట్ర అధ్యక్షుడు ఇందూరి సాగర్,బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు అయితగోని జనార్దన్ గౌడ్,నవీన్, వంగాల సురేందర్, చంటి,గణేష్,తదితరులు పాల్గొన్నారు.

---

## విత్తనాల ఎంపికలో జాగ్రత్తలు తీసుకోవాలి : ఏఈఓ

తుర్కపల్లి మండలం, జూన్ 01 (ప్రజాజ్యోతి): తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామం లో రైతులకు విత్తనాల కొనుగోలుల్లో జాగ్రత్తలు తీసుకోవాలని, నకిలీ విత్తనాలపై అవగాహన కలిగి ఉండాలని ఏఈఓ ఉమారాణి అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు తప్పకుండ విత్తనాల ప్యాకెట్ పై వివరాలను సరిచూసుకోవాలన్నారు, విత్తనాల కొనుగోలు సమయంలో తప్పనిసరిగా బిల్లు తీసుకొని పంటకాలం పూర్తియ్యేవరకు దాచుకోవాలన్నారు.ఎవరైనా లూజు విత్తనాలు అమ్మితే వాటిని తీసుకోకూడదాని, విత్తనాలు అమ్మే వారి సమాచారం వ్యవసాయ శాఖ వారికి చేరవేయాలని రైతులకు సూచించారు.ఈ కార్యక్రమం లో రైతులు పాల్గొన్నారు.



## అంగరంగ వైభవంగా హనుమాన్ జయంతి వేడుకలు

తుర్కపల్లి మండలం, జూన్ 01(ప్రజాజ్యోతి ): తుర్కపల్లి మండల కేంద్రంలో శనివారం హనుమాన్ జయంతి సందర్భంగా తుర్కపల్లి శ్రీ సీతా రామాంజనేయ స్వామి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో హనుమాన్ జయంతి సందర్భంగా స్వామివారికి పంచామృతాభిషేకం, ఆకు పూజ, సింధూర పూజ, చందనాభిషేకం, నిర్వహించి మధ్యాహ్నం శోభాయాత్రను గ్రామ పురవీధుల గుండా గ్రామం మొత్తం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జైశ్రీరామ్ అంటూ భక్తులు చేసిన శబ్దానికి తుర్కపల్లి ప్రాంతమంతా మారు మోగింది .జైశ్రీరామ్ అంటూ భక్తి తో సంస్కృతిక కార్యక్రమాలు తో పాటు భక్తి గీతాలు ఆలపిస్తూ వైభవంగా శోభాయాత్ర నిర్వహించారు .భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు తీర్థప్రసాదాలు అందజేశారు



---



## రైతులకు నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

**వ్యవసాయ అధికారి శ్రీనివాస్**

పాలక వీడు, జూన్ 1(ప్రజా జ్యోతి ): సూర్యాపేట జిల్లా పాలకీడు మండలం గుడుగుంట్లపాలెం రైతు వేదిక నందు ది 01-06-2024 శనివారం నాడు మండల టాస్క్ ఫోర్స్ టీం వారిచే విత్తన డీలర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ.. ప్రతీ డీలర్ స్టాక్ రిజిస్టర్ మెయింటెయిన్ చేయాలని కోరారు. రైతులకు కావాల్సిన వరి విత్తనాలు, పత్తి విత్తనాలు అందుబాటులో ఉంచాలని రైతులకు ఎటువంటి ఇబ్బందీ కలుగకుండా విక్రయించాలని కోరారు. విత్తనాలు విక్రయించేటప్పుడు రైతులకు తప్పనిసరిగా బిల్ రాసి ఇవ్వాలని ఆదేశించారు.మండలంలో నకిలీ విత్తనాలు అమ్మిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ లక్ష్మి నర్సయ్య, రెవెన్యూ ఇన్స్పెక్టర్ నర్సయ్య, మరియు వ్యవసాయ విస్తరణ అధికారులు శ్రీకాంత్, వెంకటేష్, శారద మరియు డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

నడిగూడెం ,జూన్ 01, ప్రజా జ్యోతి: మండల వ్యాప్తం గా హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. శనివారం హనుమాన్ జయంతి సందర్భంగా పలు దేవాలయాలతో పాటు నడిగూడెం, బృందావనపురం గ్రా మాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీక రించారు.బృందావనపురంలో గ్రామంలో అన్నదాన కార్యక్ర మం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వివిధ ఆలయాల పూజారులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు...



## 70 లక్షల విలువైన పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్ ల గుర్తింపు

**నిబంధనలకు విరుద్ధంగా శ్రీ చైతన్య పాఠశాల విక్రయాలు జరుపుతుందంటూ సామాజిక కార్యకర్తల ఆరోపణ సీజ్ చేసిన విద్యా శాఖ అధికారులు**



మిర్యాలగూడ, జూన్ 01,( ప్రజా జ్యోతి ): మిర్యాలగూడ పట్టణంలోని కృష్ణా నగర్ కాలనీలో ఓ ఇంట్లో నిబంధనలకు విరుద్ధంగా ఓ పాఠశాల పేరు చెప్పి విక్రయాలు జరుగుతున్నారంటూ సుమారు 70 లక్షల విలువైన పాఠ్యపుస్తకాలు నోటుబుక్కులను సామాజిక కార్యకర్తలు సరికొండ రుషికేశ్వర రాజు,చిలుముల కొండలు,దేవులపల్లి కార్తీక్ రాజులు గుర్తించి పట్టుకున్నారు.ఉన్నతాధికారులకు సమాచారం అందించారు.విద్యాశాఖ అధికారులు,సిబ్బంది వచ్చి సదరు గదులను సీజ్ చేసిన సంఘటన శనివారం జరిగింది.



## ఘనంగా ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు

అడ్డగూడూరు జూన్ 1 ప్రజా జ్యోతి న్యూస్ ః: మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా అడ్డ గూడూరు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ మార్కెట్ చైర్మన్ వల్లంబట్ల పూర్ణచందర్ రావు ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద టపాకాయలు కాల్చి, కేక్ కట్ చేసి,మిఠాయిలు పంచి ఘనంగా రాజగోపాల్ రెడ్డి 56వ పుట్టినరోజు వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాశం సత్యనారాయణ,గూడేపు పాండు, పూలపల్లి సోమిరెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, కడారి శ్రీశైలం, గంగరాజు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు బొమ్మగాని అంజమ్మ, కప్పల రాజేష్, మారిశెట్టి మల్లేష్, ఎండి షకీల్, సింహాద్రి, మాత్యాస్ రెడ్డి, రవీంద్రా చారి, చిప్పల పరుశు రాం, మెట్టు దయాకర్ రెడ్డి, ఏనుగుతల నాగరాజు, నాగులపల్లి రమేష్,అలువాల శంకర్, కత్తుల నరేష్, వెంకన్న, పోగుల మహేష్, కప్పల శ్రీకాంత్, మేకల తరుణ్, మహేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే వేముల వీరేశం జన్మదిన వేడుకలు

**పెద్దకాపర్తిలో ఎమ్మెల్యే వేముల వీరేశం జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరం**



చిట్యాల జూన్ 01(ప్రజాజ్యోతి): నల్లగొండ జిల్లా నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం జన్మదినాన్ని పురస్కరించుకుని చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి గ్రామంలో శనివారం యూత్ కాంగ్రెస్ నాయకుడు కాటం గణేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. అత్యవసర సమయంలో రక్తం అందించినట్లయితే వారికి ప్రాణాలు పోసినవారమవుతామని అన్నారు. ఈశిబిరంలో మండలంలోని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యువకులు 50మంది రక్తదానం చేశారు. రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికీ నిర్వాహకుడు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీనర్సింహా నాయకులు కందిమల్ల శిశుపాల్ రెడ్డి, కాటం వెంకటేశం, బొంతల అంజిరెడ్డి, ఆవుల యాదయ్య, అద్దెల లింగారెడ్డి, అద్దెల నర్సిరెడ్డి, వడ్డేపల్లి లక్ష్మయ్య, దేశబోయిన మల్లమ్మ, ఏనుగు రఘుమారెడ్డి, అంతటి నర్సింహా గౌడ్, నర్రా మోహన్ రెడ్డి, పిశాటి భీష్మారెడ్డి, సత్తిరెడ్డి, నీలకంఠం లింగస్వామి, నూతి వెంకటేశం తెల్సూరి సైదులు, రాచమల్ల జానయ్య, నమ్ముల విజయ్ కుమార్ గౌడ్, బోయపల్లి వెంకన్న గౌడ్, చెరుకు స్వామి, గోపగోని నర్సింహా, ఆవుల సుందర్, ఆవుల రమేష్, బుస్సు శ్రీనివాస్, గ్రామశాఖల అధ్యక్షులు, కార్యదర్శులు, నాయకులు పాల్గొన్నారు.

# ఉద్యమకారుడి నిరసన

**నిజమైన తెలంగాణ ఉద్యమకారులకు అన్యాయం:**
**ఉద్యమకారుడిని మరిచిన ఎమ్మెల్యే : కొత్తగట్టు యాకయ్య**



తిరుమలగిరి జూన్ 1 (ప్రజాజ్యోతి) : తెలంగాణ నిజమైన ఉద్యమకారులను గుర్తించకపోవడం పట్ల సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రానికి చెందిన కొత్తగట్టు యాకయ్య మండల కేంద్రంలోని తెలంగాణ చౌరస్తా వద్ద జాతీయ జెండా పట్టుకుని,నల్ల కండువా కప్పుకొని నిరసన వ్యక్తం చేశారు.తెలంగాణ మలిదశ ఉద్యమంలో స్వర్గీయ ఆలే నరేంద్ర ఉన్నప్పటినుండి ఉద్యమంలో చురుగ్గా పాల్గొంటూ అనేక నిర్బంధాలకు కేసులకు గురై,ఎన్నో కష్టనష్టాలను ఎదుర్కొని తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షలో భాగస్వామిని పోరాటం చేసినవారిని గుర్తించకుండా,ఎవరెవరినో గుర్తించి రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా హైదరాబాదులో ఎంపిక చేయడం సరికాదని,అప్పటి ఉద్యమకారుడు ప్రస్తుత స్థానిక ఎమ్మెల్యే మందుల సామేల్ కు తెలియదా..తిరుమలగిరి ప్రాంతంలో అసలైన ఉద్యమకారులు ఎవరో అని ప్రశ్నించారు. తిరుమలగిరిలో తెలంగాణ ఉద్యమకారుల ఎంపికలో తనకు అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు.నాటి నుండి నేటి వరకు నమ్మిన నాయకుని కోసం సిద్ధాంతం కోసం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావాన్ని స్వాగతించినోన్ని నాకంటే ఎక్కువ ఈ ప్రాంతంలో ఉద్యమకారులు ఎవరని ఇప్పటికైనా ఈ తప్పిదాన్ని వెనక్కి తీసుకురా అసలైన ఉద్యమకారులను గుర్తించాలని జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని,అధికారులను నాయకులను వేడుకొన్నారు. గత పాలకులు చేసిన తప్పే..నేటి కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని గుర్తు చేశారు.నిజమైన ఉద్యమకారులకు న్యాయం జరిగేంత వరకు పోరాటాలు చేస్తూనే ఉంటామని డిమాండ్ ను వినిపించారు.



# పట్టభద్రుల ఉప ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు అభ్యర్థులు, రాజకీయ పార్టీలు సహకరించాలి

**జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి వరంగల్- ఖమ్మం- నల్గొండ ఉప ఎన్నికల రిటర్నింగ్ అధికారి దాసరి హరిచందన**

నల్లగొండ జూన్ 01(ప్రజాజ్యోతి): వరంగల్–ఖమ్మం– నల్గొండ శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు అభ్యర్థులు, రాజకీయ పార్టీలు పూర్తి సహాయ సహకారాలు అందించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి వరంగల్– ఖమ్మం– నల్గొండ ఉప ఎన్నికల రిటర్నింగ్ అధికారి దాసరి హరిచందన కోరారు. శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ఉదయాదిత్య భవన్లో ఎమ్మెల్సీ ఎన్నికలలో పోటీ చేసిన అభ్యర్థులు, వారి ఏజెంట్లతో కౌంటింగ్ ప్రక్రియపై సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ అభ్యర్థులు,వారి ఏజెంట్లకు వివరిస్తూ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా 4 హాల్ ల లో ఓట్ల లెక్కింపుకు ఏర్పాటు చేయడం జరిగిందని, ఒక్కోహాల్లో 24 టేబుల్ ఉంటాయని మొత్తం 96 టేబుల్ లలో ఓట్ల లెక్కింపు ఉంటుందని, ఒక్కో టేబుల్ కు ఒక ఏజెంటును అభ్యర్థులు నియమించుకోవచ్చని, అలాగే రిటర్నింగ్ అధికారి టేబుల్ వద్ద ఒక ఏజెంట్ లేదా అభ్యర్థిగాని ఉండవచ్చని తెలిపారు. ఈ నెల 2 లోపు ఏజెంట్ల పేర్లు, ఫోటోలు ఇచ్చి వారి ఐడెంటిటీ కార్డులను తీసుకోవాలని తెలిపారు. ఓట్ల లెక్కింపు రోజైన జూన్ 5న ఉదయం 6 గంటలకు అభ్యర్థులు, వారి ఏజెంట్లు స్ట్రాంగ్ రూమ్ దగ్గర హాజరు కావాలని వారి ఎదురుగానే బ్యాలెట్ బాక్స్ లను స్ట్రాంగ్ రూమ్ నుండి కౌంటింగ్ హాల్కు తరలించడం జరుగుతుందని వెల్లడించారు. ఆరోజు ఉదయం 8 గంటలకు కచ్చితంగా ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుందని, ఎన్నికల ఓట్ల లెక్కింపు ఏజెంట్లు అందరూ ఉదయం 8 గంటలలోపే వారికీ కేటాయించిన టేబుల్ ల వద్ద ఉండాలని తెలిపారు. ఓట్ల లెక్కింపు కేంద్రంలోకి వాటర్ బాటిళ్లు, ఇంకు పెన్నులు, సెల్ ఫోన్లు వంటివి అనుమతించడం జరగదని, అలాగే ఆహార పదార్థాలకు సంబంధించి బయట పెయిడ్ క్యాంటీన్ ఏర్పాటు చేయడం జరుగుతుందని, అక్కడ డబ్బులు చెల్లించి వారికి అవసరమైన ఆహారాన్ని తీసుకోవాల్సి ఉంటుందని, కౌంటింగ్ హాల్లో ఏజెంట్లు పూర్తి నిశ్శబ్దం పాటించాలని , ఇనిషియల్ కౌంటింగ్, ఒక్కో టేబుల్ పై బ్యాలెట్ పేపర్లు బండిల్స్, మొదటి ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు, రెండో ప్రాధాన్యత ఓట్లు, పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు పై జిల్లా కలెక్టర్ వివరంగా వెల్లడించారు. ఎన్నికల ఏజెంట్లు పెన్సిళ్లు, జెండాలు, పార్టీ గుర్తుల వంటివి ధరించి కౌంటింగ్ కేంద్రంలోకి రాకూడదని అన్నారు. సీనియర్ అధికారులైన అదనపు కలెక్టర్లను కౌంటింగ్ హాల్స్ కు ఇన్చార్జ్ అధికారులుగా నియమించడం జరిగిందని తెలిపారు.ఏజెంట్లకు పెన్నులు,పేపర్లతో సహా సరఫరా కౌంటింగ్ హాల్లో చేయడం జరుగుతుందని, అభ్యర్థులు ,ఏజెంట్లు ఎం ఎల్ సి ఎన్నికల ఓట్ల లెక్కింపును సీరియస్ గా తీసుకోవాలని, ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా ఎవరు పని చేయకూడదని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ తో పాటు, అందరూ అదనపు కలెక్టర్లు, ఆర్డీవోలు, ఏఆర్వోలు దుప్పలపల్లి గోదాం వద్ద ఏర్పాటు చేసిన ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్ కేంద్రాన్ని తనిఖీ చేశారు.

